ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

బాపట్ల జిల్లా వార్తలు

ఆదివారం 24 ఆగస్టు 2025



3

దళారే..ధర నిర్ణేత!

నిమ్మ మార్కెట్‌లో రైతుకు గిట్టుబాటు ప్రశ్నార్థకం

ప్రత్యామ్నాయం చూసుకుంటున్న కర్షకులు

తగ్గిపోతున్న నిమ్మ సాగు విస్తీర్ణం



6

మలివిడతలో 1,338 మందికి లబ్ధి

రైతుల నుంచి వినతులతో పరిష్కారం

త్వరలో ఖాతాల్లో అన్నదాత నిధులు జమ

మరికొందరికి.. సుఖీభవ

అన్నదాత సుఖీభవపై ఆందోళన వద్దు.. అర్హులు అయితే రెండో విడతలో నిధులు జమ చేస్తామని ఈ నెల 2న అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించారు. అనర్హుల జాబితాలోని వారి నుంచి అభ్యంతరాలు స్వీకరిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి ప్రకటించినట్లుగానే అధికారులు రైతుల నుంచి సచివాలయాల వారీగా అభ్యంతరాలు స్వీకరించారు. వాటిలో అర్హులుగా గుర్తించిన రైతులకు త్వరలో అన్నదాత సుఖీభవ నగదు లబ్ధి చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. గత ప్రభుత్వ తప్పుల వల్లే జిల్లాలో అనేక మంది రైతులకు అన్నదాత సుఖీభవ లబ్ధి జరగలేదని ఆయా అభ్యంతరాల ద్వారా తేలింది.



(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

గత ప్రభుత్వం రీ సర్వే తప్పులతో జిల్లాలో పెద్దసంఖ్యలో రైతులు అన్నదాత సుఖీభవ పథకం ఫలాలకు అనర్హులుగా మారారు. ఈ క్రమంలో ఈ నెల 20 వరకు ఆయా రైతుల నుంచి అభ్యంతరాల స్వీకరించిన ప్రభుత్వం వాటిని పరిష్కరించింది. దీంతో జిల్లావ్యాప్తంగా 1,338 మంది రైతులను అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులుగా వ్యవసాయశాఖ గుర్తించింది. ఇందుకు సంబంధించిన నివేదికను ప్రభుత్వానికి ఇప్పటికే అందించింది. దీంతో వీరందరి ఖాతాల్లో త్వరలోనే ప్రభుత్వం అన్నదాత సుఖీభవ నిధులు జమ చేయనున్నది. ప్రభుత్వానికి అందిన అభ్యంతరాలలో ఎక్కువగా గత ప్రభుత్వం చేపట్టిన రీ సర్వే తప్పిదాలే ఉండడం గమనార్హం. వాటితో పాటు భూ యజమానులు మరణించడం, జాయింట్ ఎల్‌పీఎంలు, ఆధార్ అనుసంధానం జరగకపోవడం, ఈ-కేవైసీ పెండింగ్ వంటి కారణాల వల్ల కూడా అన్నదాత సుఖీభవ ప్రయోజనం రైతులకు దక్కకుండా పోయింది.

కౌలు రైతుల ఎదురుచూపులు

జిల్లాలో సేద్యం చేసేవారిలో అత్యధిక శాతం వాటా కౌలుదారులదే. దాదాపు రెండు లక్షల మంది వరకు కౌలు రైతులే ఉంటారు. ఇప్పటికే సీసీఆర్‌సీ కార్డుల జారీ ప్రక్రియ కూడా కొలిక్కి వచ్చినందున త్వరలోనే అన్నదాత సుఖీభవ పథకం నిధులు అందించడంపై ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకుంటుందని కౌలు రైతులు ఎదురుచూస్తున్నారు. అన్నదాత సుఖీభవ పథకం నిధులు అందితే పెట్టుబడి ఖర్చులకు అప్పులు చేయాల్సిన అగత్యం తప్పుతుందని కౌలు రైతులు ఆశగా ఉన్నారు.

అభ్యంతరాలకు అవకాశం

పీఎం కిసాన్ నిధులు రూ.2,000కు రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ నిధులు రూ.5,000లను ఈ నెల 2నే ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేసింది. జిల్లావ్యాప్తంగా 1,60,432 మంది రైతుల ఖాతాల్లో రూ.112 కోట్లను ప్రభుత్వం జమ చేసింది. తొలి విడతలో భాగంగానే ఈ నిధులు విడుదల చేస్తున్న ట్లు ప్రభుత్వం ప్రకటించింది. అన్నదాత సుఖీభవ పథకం నిధులు పడని రైతులు కంగారుపడొద్దని, అభ్యంతరాలు తెలపడానికి అవకాశం కల్పిస్తామని, పునఃపరిశీలనలో అర్హులని తేలితే పథకం డబ్బులను ఖాతాల్లో జమ చేస్తామని ఈ నెల 2నే ప్రభుత్వం తెలిపింది. దీంతో అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులైనప్పటికీ ఖాతాల్లో డబ్బులు పడని రైతులు వివరాలను అందించాలని ప్రభుత్వం కోరింది. దీనిలో భాగంగా వీఏఏల దగ్గరకు మొత్తం 1,617 అభ్యం తరాలు వచ్చాయి. వీటిలో 1,571 దరఖాస్తులు మం డల వ్యవసాయాధికారి వద్దకు చేరగా తుది పరిశీలన అనంతరం 1,312 మంది అర్హులుగా తేల్చి, 259 దరఖాస్తులను తిరస్కరించారు. మండల తహసీల్దార్ లాగిన్లకు 46 అభ్యంతరాలు రాగా వీటిలో 26 ఆమో దించి నాలుగింటిని తిరస్కరించారు. మరో 16 దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచినట్లు వ్యవసాయశాఖ తెలిపింది. రీ వెరిఫికేషన్‌లో భాగంగా భట్టిప్రోలు మండలం నుంచి అత్యధిక సంఖ్యలో 279 మంది రైతులు అర్హులుగా తేలారు. అద్దంకి 106, కర్లపాలెం 88, జె.పంగులూరు 87, నిజాంపట్నం మండలం 83 మంది రైతులతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

● జీతాలకు ముఖహాజరు లింకుపై ఆగ్రహం

● జూనియర్ కళాశాల అధ్యాపకుల ఆందోళన

● అసంబద్ధ నిర్ణయాలపై ఇప్పటికే అసంతృప్తి

ఇచ్చేదే కొసరు.. ఆపై కోతలా?



అసలే చేతికి వచ్చే జీతం తక్కువ.. ఆపై జీతాలకు ముఖ హాజరుతో కోతలు పడతాయని అధ్యాపకులు ఆందోళన చెందుతున్నారు. ఎన్నో సంవత్సరాలుగా క్రమబద్ధీకరణపై ఆశతో తక్కువ వేతనాలు అయినా విధులు నిర్వహిస్తున్నారు. ఇప్పుడు ఆ జీతాలకూ కోత పడేలా ఉన్నతాధికారులు తీసుకుంటున్న నిర్ణయాలపై అధ్యాపకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎఫ్‌ఆర్‌ఎస్ పేరుతో ఇప్పటికే అధికారులు వేధిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో అసంబద్ధ పని గంటలు, క్రమబద్ధీకరణ పెండింగ్‌పై ఆందోళనలో ఉన్న వారిని మరింత ఆవేదనకు గురి చేసేలా జీతాలకు ముఖహాజరును ముడి పెడుతుండటంపై లెక్చరర్లు మండి పడుతున్నారు. గతంలో ఎన్నడూ లేనట్లుగా పలు నిబంధనలు అమలు చేసి ఉద్యోగులను ప్రభుత్వానికి దూరం చేసేందుకు ఉన్నత విద్యాశాఖలోని కొందరు ప్రయత్నం చేస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

బాపట్ల, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందికి ముఖ హాజరు(ఎఫ్‌ఆర్‌ఎస్ - ఫేషియల్ రికగ్నైజేషన్ సిస్టం) ఆధారంగా జీతాలన్నట్లు వచ్చిన సమాచారంపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో 35 జూనియర్ కళాశాలలు ఉండగా 230 మంది కాంట్రాక్టు లెక్చరర్లు, ఎక్కువ సంఖ్యలో బోధనేతర సిబ్బంది పనిచేస్తున్నారు. గతంలో కళాశాలలు పని వేళలు ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉండేవి. ఇప్పుడు ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పని వేళలు పెంచారు. అయితే రవాణా సౌకర్యాలు లేక దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు ఎప్పటి మాదిరిగానే ఉదయం 10 గంటలకు కళాశాలకు వస్తున్నట్లు తెలుస్తోంది. అయినా అధ్యాపకులు 9 గంటల నుంచి పడిగాపులు కాయాల్సి వస్తోంది. అసంబద్ధంగా పని గంటలు ఎలా పెంచుతారని అధికారులపై ఇప్పటికే లెక్చరర్లు మంత్రులకు ఫిర్యాదు చేశారు. ఆ విషయం ఎటూ తేలక ముందే జీతాలకు ముఖ హాజరు లింకుపెట్టడంపై ఆగ్రహం వెల్లువెత్తుతోంది.



ఐదు నిమిషాలు ఆలస్యమైనా..

ఎఫ్‌ఆర్‌ఎస్ అమలుతోనే గత జగన్ ప్రభుత్వంపై ఉద్యోగుల్లో వ్యతిరేకత నెలకొంది. ప్రభుత్వం మారిన తర్వాత కొంత మార్పులు వస్తాయని ఉద్యోగులు ఆశించారు. అయితే ఇందుకు విరుద్ధంగా (మిగతా 4లో)

బాపట్ల జిల్లా మారితే పదవి వదులుకుంటా

● ఎమ్మెల్యే వేగేశన

ముగిసిన జోనల్.. అమరావతి చాంపియన్‌షిప్

4

వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భర్త హత్య

❖ నమ్మకంగా తీసుకువెళ్లి చంపిన ప్రియుడు

6

ఇళ్ల మధ్య నీటితో రోగాల భయం

దుర్వాసన, దోమలతో అల్లాడుతున్న ప్రజలు

పల్లెలను పట్టించుకోని పంచాయతీ అధికారులు



వారం రోజులుగా పెనుమూడి బీసీ కాలనీలో తొలగని వర్షపునీరు

రేపల్లె, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): అల్పపీడన ప్రభావంతో కురిసిన వర్షాలతో పంటలు మునిగి రైతులు నష్టపోగా.. ఇళ్ల మధ్య నిలిచిన నీటితో పారిశుధ్యం అడుగంటి గ్రామీణులు అల్లాడిపోతున్నారు. వారం రోజులుగా ఇళ్ల మధ్య నీరు నిలిచి ఉంది. దీంతో దోమలు, దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అసలే అంటువ్యాధులు ప్రబలి ఇటీవల మరణాలతో పాటు ఎందరో ఆస్పత్రుల పాలయ్యారు. ఇంతలోనే కురిసిన వర్షాలతో పారిశుధ్యం అడుగంటి పోవడంతో ఎక్కడ రోగాలు వ్యాపిస్తాయోనని ప్రజ లు భీతిల్లుతున్నారు. ఒక పక్క గ్రామాలు శుభ్రంగా ఉండాలని, అంటువ్యాధులు విజృంభించకుండా చర్యలు తీసుకోవాలని ప్రకటనలు చేస్తున్న అధి కారులు వారం నుంచి పల్లెల్లో నెలకొన్న పరిస్థితులను పట్టించుకోవడం లేదని గ్రామీణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని పెనుమూడి బీసీకాలనీలో వారం రోజులుగా గృహాల మధ్య వర్షపునీరు చేరి బయటకు వెళ్లే పరిస్థితి లేక తిష్ఠ వేశాయి. దుర్వాసనతో పాటు దోమల బెడద పెరిగిపోవడంతో విషజ్వరాలు వస్తున్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇళ్ల నుంచి బయటకు రావాలంటే మురుగునీటిలోనే వెళ్లా ల్సిన పరిస్థితి నెలకొందంటున్నారు. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు కూడా నీటిలోనే వెళ్తూ పడి గాయాలపా లవుతున్నారన్నారు. గృహాల మధ్య మురుగునీరు పోయేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులను కోరినా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు దృష్టి సారించి తక్షణమే సమస్య పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

అడవి కాదు.. ఆస్పత్రే

స్వచ్ఛాంధ్ర వర్తించదా అని ప్రశ్నలు

రోగులను భయపెట్టేలా పరిసరాలు

అద్దంకి, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): పిచ్చిచెట్లు గుబురుగా మారి.. అధ్వానంగా ఉన్న పరిసరాలను చూస్తే ఎవరైనా అదేదో చిట్టడవి అనుకుంటారు. రోగులకు చికిత్సలు అందజేసే ప్రభుత్వ ఆస్పత్రి అంటే ఎవరూ నమ్మరు. కానీ ఎవరు నమ్మినా నమ్మకపోయినా ఇది నిజం. అధికారుల నిర్లక్ష్యానికి.. ప్రజారోగ్యంపై వారిలో ఉన్న శ్రద్ధకు అద్దంకి ప్రభుత్వ వైద్యశాల పరిసరాల్లో పెరిగిన చెట్లే నిదర్శనంగా కనిపిస్తాయి. ఆవరణలో చిల్లచెట్లు, గడ్డి తొలగించకపోవడంతో చెట్లు పెద్దవిగా పెరిగాయి. ఇటీవల కురిసిన వర్షాలకు గడ్డి ఏపుగా పెరిగింది. ప్రతీ నెల నాలుగో శనివారం స్వర్ణాంధ్ర.. స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు కార్యాలయాల్లో తప్పకుండా నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించినా ఇక్కడి వైద్యాధికారులకు పట్టడంలేదని అర్థమవుతోంది. రోగులు ఉండే గదులు, ఆపరేషన్ థియేటర్ పక్కనే చెట్లు, ఏపుగా పెరిగిన గడ్డితో అధ్వానంగా మారినా అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అపరిశుభ్రతతో ఆస్పత్రిలో రోగులు దోమల బెడదతో అల్లాడుతున్నారు. విష సర్పాల సంచారంపై ఆందోళన చెందుతున్నారు.



అద్దంకి లోని ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో దట్టంగా పెరిగిన చిల్లచెట్లు

ఈ-పోస్‌లో మారని సిబ్బంది వేలిముద్రలు

జిల్లాలోని రైతు సేవా కేంద్రాల్లో నిలిచిన విక్రయాలు

ఎరువులు ఉన్నా.. విక్రయాలు లేవు

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

ఎరువులు అందవేమోనని ఆందోళనలో ఉన్న రైతులకు అధికారుల నిర్లక్ష్యం శాపంగా మారింది. రైతు సేవా కేంద్రాల్లో ఎరువుల నిల్వలు ఉన్నా విక్రయాలు నిలిచిపోయాయి. పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో వందలాది మంది వ్యవసాయ, ఉద్యాన అసిస్టెంట్లను ఇటీవల ప్రభుత్వం బదిలీ చేసిన విషయం తెలిసిందే. సిబ్బందిని బదిలీ చేసినా వారికి అధికారాలు బదిలీ చేయకపోవడంతో రైతు సేవా కేంద్రాల్లో రైతులకు అందాల్సిన సేవలు నిలిచిపోయాయి. బదిలీపై వచ్చిన ఉద్యోగుల వేలి ముద్రలు ఈ-పోస్‌లలో అప్‌లోడ్ చేయడాన్ని వ్యవసాయ, ఉద్యాన శాఖలు మరిచాయి. దీంతో రైతు సేవా కేంద్రాలకు ప్రభుత్వం ఎరువులు సరఫరా చేసినా రైతులకు విక్రయించలేని దుస్థితి నెలకొంది. బదిలీలు జరిగి నెల రోజులు దాటినా సదరు ఉద్యోగుల లాగిన్ ఐడీలు మార్చక పోవడంతో రైతు సేవా కేంద్రాల్లో ఎరువుల విక్రయాలు నిలిచిపోయాయి. దీంతో ఎరువుల కోసం రైతులు ఆర్ఎస్కేలకు వచ్చి నిరాశతో వెనుతిరిగి వెళ్తున్నారు. పల్నాడు జిల్లాలోని కేంద్రాలకు 5,300 టన్నుల ఎరువులను సరఫరా చేశారు. ఇదే స్థాయిలో బాపట్ల, గుంటూరు జిల్లాల్లో కూడా ఆర్ఎస్కేలకు ఎరువులను సరఫరా చేశారు. అయితే సాంకేతిక సమస్యల వల్ల రైతులకు ఎరువులు అందడంలేదు. వర్షాలు, కాల్వలకు నీటి విడుదలతో పంటల సాగు ఊపందుకుంది. ఎరువులు తక్షణావసరంగా ఉంది. ఈ పరిస్థితుల్లో ఎరువులు అందుబాటులో లేక రైతులు ఇక్కట్లు పడుతున్నారు. ఆర్ఎస్కేలలో ఎరువులు విక్రయాలు ప్రారంభించకపోవడంతో ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదనుగా వ్యాపారులు ఎరువులను బ్లాక్ చేసి అధిక ధరకు విక్రయిస్తూ రైతులను దోచుకుంటున్నారు. అధికారుల అవగాహనా రాహిత్యం, నిర్లక్ష్యం కారణంగా తాము ఇబ్బందులు పడాల్సి వచ్చిందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉద్యాన, వ్యవసాయ అసిస్టెంట్ల వేలిముద్రలను ఈ-పోస్‌లో అప్‌లోడ్ చేసి, లాగిన్ వసతిని కల్పించి ఎరువుల విక్రయాలు సాఫీగా జరిగేలా అధి కారులు చర్యలు తీ సుకోవాలని రైతులు కోరుతున్నారు.



పొగాకు సాగు ఏడాది నిషేధం

● ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

● అధికారులదే బాధ్యతన్న కలెక్టర్ వెంకటమురళి

బాపట్ల, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): సంక్షోభ పరిస్థితుల నేపథ్యంలో బ్లాక్, వైట్ బర్లీ పొగాకు సాగుపై ప్రభుత్వం నిషేధం విధించినందున రైతులు ఎవ్వరూ ఒక్క ఎకరా కూడా సాగు చేయకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని కలెక్టర్ వెంకటమురళి తెలిపారు. వ్యవసాయ, రెవెన్యూ, పోలీసు అధికారులతో క్యాంప్ కార్యాలయం నుంచి శనివారం నిర్వహించిన వీక్షణ సమావేశంలో ఈ మేరకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఏడాది పాటు పొగాకు సాగు నిషేధంపై ప్రభుత్వం జీవో 740 జారీ చేసినందున కఠినంగా అమలు చేయాలన్నారు. నిషేధంపై అన్ని గ్రామాల్లో దండోరా వేయించాలని, రైతులకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలో నియమించిన ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌లు క్షేత్రస్థాయిలో నిరంతరం నిఘా ఉంచాలన్నారు. ఎక్కడైనా రహస్యంగా పొగాకు సాగు చేస్తే వెంటనే పెరికివేయాలన్నారు. పొగనారు పెంచినా ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు దృష్టిసారించేలా చూడాలన్నారు.

ఎరువుల అక్రమాలపై చర్యలు

ఎరువులు, పురుగుమందులు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని కలెక్టర్ తెలిపారు. ఎరువుల కృత్రిమకొరత సృష్టించడానికి వ్యాపారులు ప్రయత్నిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల స్థాయిలో ఏర్పాటు చేసిన అధికారుల బృందాలు ఎరువుల దుకాణాల్లో తనిఖీలు చేసి అక్రమ నిల్వలపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఇన్‌చార్జి జేసీ జి.గంగాధర్‌గౌడ్, జిల్లా వ్యవసాయాధికారి సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఏడీ అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ప్రాంగణంలో చెత్తాచెదారం తొలగిస్తున్న కలెక్టర్ వెంకటమురళి, ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ తదితరులు

పరిశుభ్రత కోసమే స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర

● ర్యాలీలో కలెక్టర్ వెంకటమురళి, ఎమ్మెల్యే వేగేశన

● కలెక్టరేట్‌లో చెత్త ఊడ్చి ప్రతిజ్ఞ చేసిన అధికారులు

బాపట్ల, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): ప్రజారోగ్యం, పరిసరాల పరిశుభ్రత కోసం కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని చేపట్టిందని కలెక్టర్ వెంకటమురళి, ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. కలెక్టరేట్‌లో శనివారం జిల్లా అధికారులు, నాయకులతో కలిసి స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర ర్యాలీ నిర్వహించారు. చీపుర్లు పట్టి రోడ్డులు ఊడ్చి చెత్తాచెదారం తొలిగించి కలెక్టరేట్ ప్రాంగణం శుభ్రం చేసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలన్నారు. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమాల్ని విస్తృతంగా చేపట్టిన సంస్థలకు అక్టోబరు 2 గాంధీజయంతి సందర్భంగా అవార్డులు అందజేస్తామన్నారు. ఎమ్మెల్యే వేగేశన మాట్లాడుతూ ప్రతిఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజల ఆరోగ్యం ముడిపడి ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి జేసీ జి.గంగాధర్‌గౌడ్, డీపీవో ప్రభాకర్, డీఎంహెచ్‌వో డాక్టర్ ఎస్.విజయమ్మ, జిల్లా రవాణాశాఖాధికారి పరంధామరెడ్డి, ఎక్సైజ్ ఈఎస్ వెంకటేశ్వరరావు, గృహనిర్మాణశాఖ పీడీ వెంకటేశ్వరరావు, జిల్లా ప్రణాళిక అధికారి షాలెంరాజు, ఆర్డీవో పి.గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి, డీఈవో ఎస్.పురుషోత్తం, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు, తహసీల్దార్ షేక్.సలీమా తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా రేషన్ పంపిణీ

● ఈపూరుపాలెం రేషన్ దుకాణం తనిఖీలో జేసీ

ఈపూరుపాలెం(చీరాల), ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : నిరుపేదలకు అందించే రేషన్ సరుకుల పంపిణీలో పారదర్శకత పాటించాలని జేసీ గంగాధర్‌గౌడ్ తెలిపారు. తహసీల్దార్ గోపీకృష్ణతో కలిసి శనివారం చీరాల మండల పరిధిలోని ఈపూరుపాలెం రేషన్ షాపు నెం.8లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతీ నెల 26 నుంచి నెల చివరి తేదీ వరకు వయోవృద్ధులు, దివ్యాంగులు, గర్భిణులకు రేషన్ సరుకులు డీలర్లు ఇళ్ల వద్దే పంపిణీ చేయాలన్నారు. అలాగే మొదటి తేదీ నుంచి కార్డుదారులకు సరుకులు అందించాలని సూచించారు. వ్యత్యాసం గుర్తిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. తనిఖీలలో సివిల్ సప్లై జిల్లా అధికారి జమీర్‌బాషా, డీటీ గీత పాల్గొన్నారు.



స్టాకు వివరాలు పరిశీలిస్తున్న జేసీ గంగాధర్‌గౌడ్

నాగార్జున కొండలో పర్యాటకుల సందడి

విజయపురిసౌత్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): నాగార్జున కొండలో శనివారం పర్యాటకులు సందడి చేశారు. స్థానిక లాంచీ స్టేషన్ నుంచి నాగసిరి, శాంతిసిరి, అగస్త్య లాంచీలలో వీరు నాగార్జున కొండకు చేరుకున్నారు. కొండపై గల మ్యూజియం, అనుపులోని మహాస్థూపం, అశ్వమేధ యజ్ఞశాల, బోధి వృక్షం, యాంపి థియేటర్ శ్రీరంగనాథస్వామి ఆలయం తిలకించారు. ఎత్తిపోతల జలపాతాన్ని వీక్షించారు. లాంచీల ద్వారా పర్యాటక శాఖకు రూ. 45 వేల ఆదాయం సమకూరినట్లు లాంచీ యూనిట్ అధికారులు తెలిపారు.

పురపాలక సంఘం, బాపట్ల

ఆర్.ఓ.సి.నెం.898/2023/జి2 తేది.22.08.2025

ప్రకటన

ప్రభుత్వ ఉత్తర్వుల నెం. 650, యం.ఏ & యు.డి. తేది. 27-10-1993 మాస్టర్ ప్లాను ప్రకారము, బాపట్ల పురపాలక సంఘ పరిధిలో రోడ్లను అభివృద్ధి చేయుటలో భాగంగా జి.బి.సి. రోడ్డు, రథం బజారు మరియు ఎ.జి. కాలేజీ రోడ్డులను విస్తరణ చేయడం జరిగింది. సదరు రోడ్డు విస్తరణలో స్థలం కోల్పోయిన యజమానుదారులకు TDR (Transferable Develpment Rights) బాండ్లు జారీ చేయు విషయమై పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్ డిపార్టుమెంటు వారు మెమో నెం. 2250050/M2/2023, తేది. 30.10.2023 నందు Scrutiny కమిటీని ఏర్పాటు చేసియున్నారు. సదరు Scrutiny కమిటీ వారు Scrutiny చేసిన స్థల యజమానుదారుల వివరములు ఈ క్రింది విధముగా ఉన్నవి.

S. No	Structure No	Name of the Building (or) Site Owner	Location of Site	Registered deed No	Extent of Land effected (Sq.Mts)	Door No	Survey No
1	5	Brundavanam Srinivsamurthy Acharyulu	Radham Bazar	6627/2010	11.84	10-3-14	501/1
2	71	Muppalaneni Srinivasarao	Ag College Road	2166/1993	40.32	12-3-11	484/1
3	55	Kollipara Srinivasarao	GBC Road	4899/2023	9.9	10-2-138/2	489/3
4	67	Thatavarthi Suresh	Ag College Road	184/1988	6.44	12-3-20	484/1
5	38	Thatavarthi Suresh	Radham Bazar	7213/2020	7.95	10-1-50	501/1
6	53	Itha Sriranganadham	Radham Bazar	75/1981	5.31	10-1-25	503/3
7	13	Boddupalli Narayana	GBC Road	5952/2012	36.43	15-4-12	510/3
8	19	Chamarthi Gopala Krishnamurthy	GBC Road	362/1997	43.18	16-2-5	479/1, 2
9	20	Komaravolu Seshu Kumar	Ag College Road	377/2001	43.46	12-2-12	466/5
10	24	Vegesana Narendra Varma	GBC Road	1006/2015	10.19	16-1-37	479/3, 479/4B

పై తెలిపిన వారు యొక్క డాక్యుమెంట్లను Scrutiny కమిటీ వారు Scrutiny చేసి TDR బాండ్లు మంజూరు చేయుటకుగాను ఆమోదము తెలిపియున్నారు. కావున పై తెలిపిన వారికి TDR బాండ్లు మంజూరు చేయు విషయములో ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల 7 రోజులలోపు బాపట్ల పురపాలక సంఘ కార్యాలయమునకు దాఖలు చేయవలెనని తెలియజేయడమైనది.

సం/- **కమీషనరు,**
బాపట్ల పురపాలక సంఘం

కూతురితో వచ్చి..

కృష్ణానదిలో దూకి తల్లి ఆత్మహత్య



అనేఖ్య



విజయభార్గవి మృతదేహం

తాడేపల్లి టౌన్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): ఏం కష్టమొచ్చిందో ఆ తల్లికి... కూతురిని ఒడ్డున కూర్చోబెట్టి కృష్ణా నదిలో దూకి తనువు చాలించింది. ఒంటరైన పాపని ప్రశ్నిస్తే తల్లిదండ్రుల పేర్లు చెబుతుంది కానీ, ఇతర వివరాలు చెప్పలేకపోతోంది. ఈ విషాద ఘటన తాడేపల్లి పరిధిలోని సీతానగరం వద్ద శనివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం. పుష్కరఘాట్ల వద్ద ఓ తల్లి కూతురిని మధ్యాహ్నం 3 గంటల సమయంలో తీసుకువచ్చింది. కొద్దిసేపటికే కూతురిని మెట్ల మీద కూర్చోబెట్టి అకస్మాత్తుగా నదిలోకి దూకేసింది. స్థానికులు కాపాడేలోగా చనిపోయింది. పోలీసులు మృతదేహాన్ని బయటకు తీయించి, పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చిన్నారిని విచారించగా తన పేరు అనేఖ్య అని, తల్లి పేరు విజయభార్గవి, తండ్రి పేరు నరేష్ అని చెబుతోంది. ఊరు తదితర వివరాలు చెప్పలేకపోతోందని పోలీసులు తెలిపారు. ఎవరైనా గుర్తించినట్లయితే సీఐ 86888 31361, ఎస్ఐ 8143 8734 09 నెంబర్లలో సంప్రదించాలని ఎస్ఐ సతీష్ తెలిపారు.

బాపట్ల జిల్లా మారితే పదవి వదులుకుంటా : ఎమ్మెల్యే వేగేశన



ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

బాపట్ల, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : బాపట్ల జిల్లా కేంద్రం చీరాలకు మారుతుందని వస్తున్న వదంతులు ప్రజలు నమ్మవద్దని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. కలెక్టరేట్‌లో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. జిల్లా కేంద్రాన్ని చీరాలకు మార్పు చేస్తారనే ప్రచారానికి క్లారిటీ ఇచ్చారు. ఇది కేవలం వైసీపీ శ్రేణులు చేస్తున్న దుష్ప్రచారం మాత్రమేనని కొట్టిపడేశారు. అదే జరిగితే తన పదవికి రాజీనామా చేస్తానని నరేంద్రవర్మ ప్రకటించారు. జిల్లా రద్దు చేస్తారని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. జిల్లా కేంద్రాన్ని మార్పు చేసే ప్రతిపాదన కూడా లేదన్నారు. కేవలం ఊహాగానాలు మాత్రమే సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయన్నారు. వైసీపీ ప్రజాప్రతినిధులు సృష్టిస్తున్న వదంతులు మాత్రమేనని ప్రజలు దీనిని నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. బాపట్ల జిల్లా కేంద్రంగా కేంద్రానికి ప్రతిపాదన కూడా వెళ్లిందన్నారు. కొన్ని జిల్లాలు పెరిగే అవకాశం ఉన్నప్పటికి పార్లమెంట్ కేంద్రమైన బాపట్లలోనే జిల్లా కేంద్రం ఉంటుందని నరేంద్రవర్మ స్పష్టం చేశారు. వదంతులు అరికట్టే విధంగా ప్రజలల్లోకి ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని తీసుకెళ్లాలని ఆయన కోరారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.35 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	106, 114, 125
చికెన్ విత్ స్కిన్(కిలో)	204.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	214.00

వరద బకాయిలు సగం విడుదల

● ఆంధ్రజ్యోతి కథనానికి స్పందించిన అధికారులు



నగదు చెక్కులను అందజేస్తున్న తహసీల్దార్ వెంకటేశ్వర్లు

కొల్లూరు, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : వరద బకాయిలను ఎట్టకేలకు అధికారులు సగం విడుదల చేశారు. గత సంవత్సరం కృష్ణా నదికి భారీ వరదలు రావడంతో అధికార యంత్రాంగం వరద బాధితుల కోసం ఆహార పానీయాలు లంక గ్రామాలకు చేరవేశారు. సరఫరాదారులకు వరద తగ్గిన అనంతరం బకాయిలు చెల్లించకపోవడంతో 'కలెక్టర్ గారూ ఆదుకోండి' అనే శీర్షికన ఈ నెల 12న కథనం ప్రచురితం కావడంతో అధికారులు స్పందించారు. బకాయిలు రూ.16,18,602లలో రూ.8,15,610లను విడుదల చేశారు. ఆయా నిధులను చెక్కుల రూపంలో కొల్లూరులోని కనగాల ఫిల్లింగ్‌కు రూ.3,12,618, ఆంజనేయ విలాస్‌కు రూ.1,74,910, ఈనాడు గ్రాండ్‌కు 1,58,82లు, తెనాలికి చెందిన పద్మావతి మీల్స్ అండ్ క్యాటరర్స్ కు రూ.1.70లక్షల నగదు చెక్కులను తహసీల్దార్ బి. వెంకటేశ్వర్లు అందజేశారు. ఇంకా సుమారు రూ.8.3 లక్షల వరకు బకాయిలు ఉన్నాయి. వాటిలో ఆంజనేయ విలాస్‌కు రూ.1,74,910, ఈనాడు గ్రాండ్‌కు రూ.1,89,018లు బకాయిలు రావాల్సి ఉంది. మరికొంతమంది సరఫరా దారులకు సుమారు రూ.5 లక్షల వరకు చెల్లించాల్సి ఉంది. మిగిలిన బకాయిలు కూడా త్వరితగతిన చెల్లించి ఆదుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు.

OFFICE OF THE SUPERINTENDENT GOVERNMENT GENERAL HOSPITAL GUNTUR

Rc.No.01/S1/Tenders-2025 Dated:23.08.2025

TENDER NOTIFICATION

Sealed Tenders are invited from the reputed manufactures / Distributers and retailers for supply of the following items for use in Government General Hospital, Guntur, for a period of 02 (two) years:

S.No	Description
I	Implants (Orthopedics, Plastic Surgery, Neurosurgery & Other Surgical Implants)

Date of Sale of Tender Application : 25.08.2025 Time 10:30 AM
Last Date of Sale of Tender Application : 07.09.2025 Time 05:00 PM
Last Date for submission of tender applications : 08.09.2025 Time 03:00 PM
Date of opening of Tender : 09.09.2025 Time 11:00 AM

Technical and Financial bids should be submitted in separate sealed covers. The Sealed tender will be opened in the presence of the Joint Collector / Chairman, District Purchase Committee, Guntur District, Guntur and the Tender Committee. Authorized Representatives of the Tenderer should attend the tender opening on 09.09.2025 at 11:00 AM at Joint Collector's Chamber, O/o Collectorate, Guntur.

The Tender form should be obtained from this Office in any working day from 10:30 AM to 05:00 PM on payment of Rs.5000-00, payable in cash at Hospital Stoppages Counter, Government General Hospital, Guntur.

The sealed Tenders along with Demand Draft towards E.M.D and other required documents to be submitted to this Office within the stipulated time.

This office is not responsible for any postal delay. The Superintendent, GGH Guntur is the final authority to accept or reject any tender without assigning any reason.

Sd/- **SUPERINTENDENT**
Govt.General Hospital, Guntur.

ఆంధ్రజ్యోతి సండే క్లాసిఫైడ్స్ SUNDAY CLASSIFIEDS

ఉద్యోగావకాశాలు

→ గుంటూరు సిటీలోని ప్రముఖ బ్యూటీ పార్లర్ నందు అనుభవం గల బ్యూటీషన్స్ కావలెను. సంప్రదించండి సెల్ నెం : 98483 51819. AJG-248631

→ ORR మరియు రెండు బైపాస్ లకు దగ్గరలో CRDA and RERA Layout లో బ్యాంకు లోన్‌తో ప్లాట్స్ కలవు. మార్కెటింగ్ ఏజెంట్స్ కూడా కావలెను. సెల్ నెం: 8309367895 AJG-248630

→ కమ్మజన సేవాసమితి గుంటూరులోని వసతి గృహంలో కంప్యూటర్ DTP తెలుగు, ఇంగ్లీషు అనుభవం కల్గిన మహిళ అభ్యర్థి కావలెను. సంప్ర॥ 95733 82906. KC-609

→ కోటక్ లైఫ్ లో పార్ట్ టైమ్, ఫుల్ టైమ్ జాబ్ చేయండి ఆర్థికంగా, కార్పొరేట్ ఉద్యోగిలా ఎదగండి, రిటైర్ ఉద్యోగులు, గృహిణిలు, మహిళలు, అ: 10th, ఇంటర్, డిగ్రీ. ఫోన్ : 70134 81406 AAA-10110

→ విజయవాడ మహిళా విద్యాసంస్థ హాస్టల్‌లో వుండి వంట చేయుటకు వంట మనిషి, హెల్పర్స్ (ఆడవారు మాత్రమే) కావలెను. ఉచిత వసతి, భోజన సౌకర్యం: ✆ 93477 18787 AJB-209482

→ కోటక్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ గుంటూరు ఆఫీస్‌లో పనిచేయుటకు ఫిమేల్ ఎంప్లాయిస్ కావలెను. అ: డిగ్రీ, వ: 25-40, టైం : 10-5, ఫోన్ : 95339 22684. AAA-10103

→ పంజాబ్ నేషనల్ బ్యాంక్ మెట్ లైఫ్‌లో పనిచేయుటకు సేల్స్ మేనేజర్స్, డిస్ట్రిబ్యూషన్ మేనేజర్స్, అడ్వైజర్స్ కావలెను. అన్‌రోల్. 30K శాలరీ + ఇన్‌సెంటివ్+కమీషన్. P/T. ఫ్రీఫు. ఫోన్ : 99498 39400 SAAA-939

→ ప్రముఖ NBFC కంపెనీ నందు పనిచేయుటకు EXECUTIVES కావలెను. ఆకర్షణీయమైన జీతం + ఇన్సెంటివ్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాలు. ✆ 91105 84789 AJB-235745

→ Wanted 1) Technical Engineer : Graduate in Instrument Engineering Having 2 Years Experience in Granite Factory and Maintains The Machines 2) Supervisers Intermeidate / Gruduate having 3 years Experience in Any granite cutting or Polishing Industry 3) Data Entry Operator : Graduate with 2 years Experience in any industry 4) Accounts Assistant : B.Com with 3 years Experience in any Industry / Organization in Reputed granite Facotry located at Vemavaram (V) Ballikurava (Mandal) Bapatla Dist., Ph : 99898 93429 AJB-2069

ఎడ్యుకేషన్

→ లాంగ్ టర్మ్ కోచింగ్ ఫర్ AP EAPCET-2026, అత్యుత్తమ ఫ్యాకల్టీచే విద్యాబోధన, హాస్టల్ వసతి కలదు. క్రొత్త బ్యాచ్ ప్రారంభ తేది : 17-07-25. శ్రీ దివ్య ఇన్‌స్టిట్యూషన్స్, 2/3, అరండల్‌పేట, గుంటూరు. సెల్ : 73967 55801, 73865 51911. NAM-97

మ్యారేజ్ లింక్స్

→ SVS కాపు అండ్ ఆల్ కాస్ట్ పరిచయ వేదిక, 1వ, 2వ వివాహం మరియు తోడు, నీడ వధూవరులకి తేది.07-09-2025 విజయవాడలో ఉ॥9గం నుండి సా॥6.30 వరకు. సెల్ : 9398296993 AJO-211491

→ వడ్డెర, వడ్డీలు కులములో మొదటి వివాహం, రెండవ వివాహం వధూవరులకు పరిచయ వేదిక, సెప్టెంబర్ 21వ తేది ఆదివారం విజయవాడలో ఉదయం 8:30 నుండి మధ్యాహ్నం 2.30 వరకు, సంప్ర॥ 8712889055 AJO-211496

సర్వీసెస్

డెంటల్

→ బృందావన్ డెంటల్ కేర్ లక్ష్మీపురం నుండి రాజేంద్రనగర్ 1వ లైన్, గొట్టిపాటి కళ్యాణ మండపం ఎదురుగా శ్రీ కృష్ణ రెసిడెన్సీ #103 కు మార్చబడినది. కావున గమనించగలరు. సెల్ : 9985113333. AJG-248829

తెనాలిలో అతి తక్కువ ధరకే CRDA ప్లాట్లు

తెనాలి 10KM పరిధిలో మరియు పరిసర ప్రాంతాలలో ఎక్కడ లేని విధంగా తక్కువ ధరకే CRDA వారి అప్రూవల్ పొందిన ప్లాట్లు కలవు. (13 వెంచర్లు దిగ్విజయంగా పూర్తి చేసిన **ఆంజనేయ హౌసింగ్ ఎస్టేట్ (ప్రై॥లి॥)** వారి **మారుతి డెల్టా సిటీ** వెంచర్ నందు 150, 167, 200, 250 చ॥గ॥లో లభ్యం.

సంప్రదించండి : **99859 65201 9032 33 11 99**

అమ్మకము

→ కోటి గ్రానైట్స్ - క్లియరెన్స్ సేల్ ! బల్క్ స్టాక్ క్లియరెన్స్ కారణంగా గ్రానైట్ స్లాబులపై ప్రత్యేక రాయితీలు ! సాయిబాబా రోడ్, కొరిటిపాడు, గుంటూరు. సంప్ర॥ 94402 49796 AJG-239634

రియల్ ఎస్టేట్

→ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కంతేరు, కాజా మరెక్కడైనా ప్లాట్లు అ/కొ సంప్ర॥ జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. **Ph: 73823 96677.** SAAA-940

→ గుంటూరు JKC కాలేజి రోడ్, గోర్లవారిపాలెం వద్ద CRDA అప్రూవల్ ప్లాట్స్ అమ్మకానికి కలవు. బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. సంప్రదించండి : 99895 33339 AJG-238888

→ శ్రీ సాయి రియల్ ఎస్టేట్ & కన్సల్టెన్సీ, గుంటూరు రాజధాని ప్రాంతాల్లో ఇల్లు, స్థలాలు, పొలాలు, అపార్ట్‌మెంట్స్, కమర్షియల్ స్థలాలు బిల్డింగ్స్ కొను॥ అమ్ము॥ మరియు లోన్స్ కొరకు సంప్ర॥ చంద్రమౌళినగర్, 7/2, ఎన్టీఆర్ స్టేడియం మెయిన్ గేటు ఎదురు రోడ్డు, సెల్ : 98490 38672, 81869 46260. AJG-239412

→ గుంటూరు నగరంలోని 3rd ఫేజ్, గొల్లపూడి to చెన్నై హైవే 200 అడుగుల (మాస్టర్ ప్లాన్) రోడ్ దగ్గరలో పుష్కలమైన మంచి నీటిని గుంటూరు నగర వాసులకు అందిస్తున్న అతి మెరుగైన ప్రాంతంలో 25 ఎకరాల మెగా C.R.D.A ప్లాట్స్, అపార్ట్‌మెంట్స్, విల్లాస్ కొరకు సంప్ర॥ శ్రీ సాయి రియల్ ఎస్టేట్ & కన్సల్టెన్సీ, చంద్రమౌళినగర్, 7/2, NTR స్టేడియం దగ్గర, గుంటూరు. సెల్ : 98490 38672, 81869 46260. AJG-239409

పొలము అమ్మకము

బాపట్లలో N.H 216 నుండి సుమారు 400 మీటర్ల దూరంలో 75 సెంట్లు పొలం అమ్మకానికి కలదు. పొలం ముందు 40 అడుగుల డొంక రోడ్డు కలదు. సంప్ర: ✆ 77298 73973 AJB-235396

PLOT FOR SALE

→ చ॥ గజం 10,999/- మాత్రమే APCRDA అప్రూవ్డ్ వెంచర్ నందు ఓపెన్ ప్లాట్స్ అమ్మకమునకు కలవు. గుంటూరు-Hyd హైవే ప్రక్కన, 70% బ్యాంకు లోన్ సౌకర్యం కలదు. సంప్ర॥ 96522 46386. AAA-10091

→ బుడంపాడు - నారాకోడూరుకి మధ్యలో మెయిన్ రోడ్‌కు అనుకొని కార్పొరేషన్ పరిధిలో రాజధాని అమరావతి రింగ్ రోడ్ దగ్గరలో నివాస యోగ్యమైన డెవలప్మెంట్ చేసిన స్థలాలు అమ్మకానికి కలవు. సంప్ర॥ 89785 63337. AAA-10271

FLAT FOR SALE

→ తెనాలి కొత్తపేట, అష్టలక్ష్మి గుడి దగ్గర మహాలక్ష్మి టవర్స్, ఫ్లాట్ నెంబర్ - 402లోని డబల్ బెడ్ రూమ్ ఫ్లాట్ అమ్మకమునకు కలదు. సంప్ర॥ 6305370456 AJG-239282

అద్దెకు

→ రెవెన్యూ కళ్యాణ మండపం దగ్గర, కంకరగుంట ఫ్లైఓవర్ దగ్గర విష్ణు రెసిడెన్సీ ప్రక్క రోడ్‌లో గల డబుల్ బెడ్ రూమ్ పోర్షన్ గ్రౌండ్ ఫ్లోర్‌లో అద్దెకు కలదు. కమోడ్ సౌకర్యం కలదు. సంప్ర॥ 9493908517. AAA-10283

→ అంకమ్మనగర్ మెయిన్‌రోడ్ SP గారి బంగ్లా ఎదురు వెంకటలక్ష్మి నిలయం 3వ ఫ్లోర్‌లో 24 గం॥ మంచి నీటితో అన్ని వసతులతో ఫ్యామిలీలకు, బ్యాచిలర్స్‌కు తక్కువ ధరకు అద్దెకు గలదు. ఫోన్ : 99591 25860. RK-698

కమర్షియల్

→ గుంటూరు : 4/7 బ్రాడీపేట "స్వరాజ్ ప్లాజా" బిల్డింగ్ నందు 1వ ఫ్లోర్‌లో 1285 Sft. స్పేస్ కమర్షియల్ పర్పస్‌కు అద్దెకు ఇవ్వబడును. సెల్లార్ పార్కింగ్ & మున్సిపల్ వాటర్ కలదు. Ph: 9177970111. AJG-248838

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు
ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు
99854 03281
సమయం : ఉ॥ 10:00 గం॥ల నుండి సా॥ 06:00 గం॥ల వరకు (సోమవారం నుండి శనివారం వరకు)

→ నూతన భవనము 3 అంతస్తులు, ప్రతి అంతస్తు 4400 చ.అ.లు. బ్యాంకులు, కార్యాలయాలకు అనువైనది. 100 అడుగుల రోడ్డు కామినేని హాస్పటల్ సమీపంలో కానూరు - విజయవాడ సంప్రదించండి. 63018 05709 AJB-236009

లీకేజీ సమస్యలా?

→ బాత్ రూమ్ లీకేజి గోడలపై చెమ్మ, శ్లాబ్ లీక్, శ్లాబ్ క్రాక్స్, వాటర్ ట్యాంకర్ లీక్, సంప్స్ లీక్, వాల్‌క్రాక్స్ ఎటువంటి లీకేజీపైనైనా 100% గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము. సంప్ర॥ 9642458892 AJG-248614

బిల్డింగ్ డిమాలిష్

→ పాత బిల్డింగ్స్, పెంకుటిళ్ళు, రేకుల షెడ్లు, పగల కొట్టబడును మరియు పాత కలప, ఐరన్ రేకులు, సిమెంట్ రేకులు కొనబడును. ఫోన్ : 98494 81424, 80746 77449. AJG-248842

పాత బిల్డింగ్ పగులకొట్టబడును

→ పాత పెంకుటిల్లు, పాత రేకుల షెడ్లు, పాత కలప కొనబడును. పాత దర్వాజాలు, పాత కిటికీలు కొనబడును. పాత సిమెంట్ రేకులు, ఐరన్ రేకులు కొనబడును. గుంటూరు. సంప్ర॥98850 16500, 95051 21245 AJG-151256

బోర్ వెల్స్

→ విజయ బోర్ వెల్స్ : 4-1/2, 6-1/2; 7' & 8' అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. గుంటూరు. సంప్ర॥ 98662 22717, 98481 83887. AAA-10272

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ముగిసిన జోనల్..

అమరావతి చాంపియన్‌షిప్

పెదకాకాని, గుంటూరు 23 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఈ నెల 20 నుంచి నిర్వహిస్తున్న అమరావతి చాంపియన్‌షిప్ జోనల్ స్థాయి క్రీడా పోటీలు శనివారంతో ముగిశాయని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి పి.నరసింహారెడ్డి తెలిపారు. అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, బాక్సింగ్, హాకీ, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ వంటి పది క్రీడాంశాల్లో అండర్-14 బాల బాలికల విభాగాల్లో ఈ పోటీలు జరిగాయన్నారు. ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల, నెల్లూరు, కృష్ణ, ప్రకాశం జిల్లాలకు చెందిన సుమారు 2,087 మంది క్రీడాకారులు పాల్గొన్నారని చెప్పారు. విజేతలు ఆదివారం నుంచి ఈ నెల 26వ తేదీ వరకు తిరుపతిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని వెల్లడించారు. వీరికి క్రీడా సామగ్రి, టీఏ మంజూరైనట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి విజేతలు 29న జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదగా పతకాలు అందుకుంటారని పేర్కొన్నారు. 1.కబడ్డీ:నెల్లూరు బాలురు జట్టు, ఎన్టీఆర్ బాలికల జట్టు, 2.ఖోఖో: బాపట్ల బాలుర, నెల్లూరు బాలికల జట్లు, 3.బాస్కెట్‌బాల్: గుంటూరు బాలుర, పల్నాడు బాలికల జట్లు 4.హాకీ: బాపట్ల బాలుర, నెల్లూరు బాలికల జట్లు, 5.వాలీబాల్: గుంటూరు బాలుర, ఎన్టీఆర్ బాలికల జట్లు రాష్ట్రస్థాయి పోటీల్లో తలపడనున్నట్లు వెల్లడించారు.

ఇచ్చేదే కొసరు.. ఆపై కోతలా?

(3వ పేజీ తరువాయి)

నిర్ణయాలు తీసుకోవడం విచిత్రం. ఎఫ్ఆర్ఎస్ యాప్‌లో ఐదు నిమిషాలు ఆలస్యంగా హాజరు వేసినా ఆ రోజు ఆబ్‌సెంట్‌గా చూపిస్తున్నదని పలువురు వాపోతున్నారు. పల్నాడు, బాపట్ల, గుంటూరు జిల్లాల్లో ఎక్కువగా జూనియర్ కళాశాలలు గ్రామీణ ప్రాంతాల్లోనే ఉన్నాయి. ఆయా కళాశాలలకు ఎక్కువమంది లెక్చరర్లు సుమారు 80 కిలోమీటర్ల ప్రయాణించి విధులకు హాజరౌతున్నారు. ఈ పరిస్థితుల్లో ఎఫ్ఆర్ఎస్ వల్ల వచ్చే జీతంలో కోతలు ఎక్కువగా ఉంటాయి. సెల్‌సిగ్నల్ లేకపోయినా.. యాప్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తినా ఉద్యోగికే నష్టం జరుగుతుంది. ఇస్తుందే తక్కువ జీతం.. అందులో కోతలు అంటే ఎలా అని పలువురు లెక్చరర్లు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం గుంటూరు జిల్లాలో పనిచేస్తున్న 230 మంది కాంట్రాక్టు లెక్చరర్లలో ఎక్కువ మంది క్రమబద్ధీకరణకు అర్హత కలిగి ఉన్నారు. ప్రభుత్వం మారిన తర్వాత క్రమబద్ధీకరణ ప్రక్రియకు బ్రేక్‌తో 14 నెలలుగా అసంతృప్తితో ఉద్యోగం చేస్తున్నారు. క్రమబద్ధీకరణ విషయాన్ని పట్టించుకోకుండా అధికారులు ఎఫ్ఆర్ఎస్‌కు జీతాలు లింకు పెట్టేందుకు ప్రయత్నం చేయడంపై అసంతృప్తి, ఆందోళన వెల్లువెత్తుతోంది.

బగళాముఖి ఆలయానికి..

ఇన్వెర్టర్స్, బ్యాటరీలు అందజేత



ఆలయ విశిష్టతను వివరిస్తున్న ఈఓ

పిట్టలవానిపాలెం, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చందోలు గ్రామంలో వేంచేసియున్న బగళాముఖి అమ్మవారి దేవస్థానానికి నూజివీడు సీడ్స్ లిమిటెడ్ సహకారంతో రూ.1.25 లక్షల విలువ కలిగిన 5.2 కిలోవాట్స్ సామర్థ్యం గల ఇన్వెర్టర్స్, నాలుగు బ్యాటరీలను ఆలయానికి ఎన్ఎస్ఎన్ సంస్థ మేనేజింగ్ అండ్ డైరెక్టర్ వేములపల్లి శ్రీనివాసరావు బహూకరించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి జి.నరసింహమూర్తి శనివారం వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మేనేజర్ వేములపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇటీవల తమ సంస్థ అధినేత మండవ ప్రభాకరరావు బగళాముఖి ఆలయానికి విచ్చేశారన్నారు. ఈఓ జి.నరసింహమూర్తి వర్షాకాలంలో విద్యుత్ అంతరాయం కారణంగా ఆలయానికి విచ్చేసే భక్తులకు ఆసౌకర్యం కలుగుతుందని తెలియజేశారన్నారు. దీనికి స్పందించి ఇన్వెటర్స్ బ్యాటరీలలను అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా బగళాముఖి అమ్మవారి ఆలయ విశిష్ఠతను శ్రీనివాసరావుకు వివరించారు.

పులిచింతల సమాచారం

అచ్చంపేట, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): పులిచింతల ప్రాజెక్టులో శనివారం 33.18 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్టు పులిచింతల ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. ఎగువ నుంచి 3,87,101 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టుకు చేరుతోంది. ప్రాజెక్టు వద్ద పవర్ జనరేషన్ ద్వారా 16,600, లీకుల ద్వారా 400, 11 గేట్లను 4.5 అడుగుల మేర, మరో ఒక గేటును మూడు అడుగుల మేర ఎత్తి 3,64,796 క్యూసెక్కులు, మొత్తం 3,81,796 క్యూసెక్కుల నీరు దిగువ కృష్ణకు విడుదల చేస్తున్నారు.

సబ్‌జైల్లో తనిఖీ నిర్వహించిన జడ్జి వెన్నెల

రేపల్లె, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): ఖైదీలు క్షణికావేశానికి లోనుకావద్దని మీ వెనుకాల మీ కుటుంబాలు ఆధారపడి ఉంటాయని సీనియర్ సివిల్‌జడ్జి ఎస్‌పీడీ వెన్నెల అన్నారు. శనివారం స్థానిక సబ్‌జైల్‌లోని ఖైదీలకు పెట్టే ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. అనంతరం ఖైదీలకు న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చట్టాలపై ఖైదీలు అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ప్రతీ ఖైదీ సమయస్ఫూర్తితో ఉండాలని సూచించారు. అనంతరం ఖైదీల గదులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సబ్‌జైల్ సూపరింటెండెంట్ ఎం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వినాయక చవితి ఉత్సవాలకు నిబంధనలు పాటించాలి

● ఎస్‌ఐ శ్రీనివాసరావు

వేమూరు, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో నిర్వహించనున్న వినాయక చవితి ఉత్సవాలకు ప్రభుత్వ నిబంధనలను నిర్వహకులు తప్పనిసరిగా పాటించాలని వేమూరు ఎస్‌ఐ శ్రీనివాసరావు తెలిపారు. శనివారం ఆయన ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ సంప్రదాయ ప్రకారంగా నిర్వహించుకుని వినాయక ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా కొన్ని నిబంధనలను పెట్టారన్నారు. వాటిని పాటించాలన్నారు. ఉత్సవాలు ప్రారంభమైన రోజు నుంచి నిమజ్జనం చేసే వరకు నిర్వహణ బాధ్యతలు కమిటీ సభ్యులపై ఉంటుందన్నారు. ఉత్సవాల నిర్వహణకు మూడు రోజులు ముందుగానే పోలీసుశాఖ విద్యుత్ శాఖ, అగ్నిమాపక శాఖల నుంచి అనుమతులు పొందాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని కూడా హెచ్చరించారు.

చికిత్స పొందుతూ కౌలు రైతు మృతి

కొల్లూరు, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చికిత్స పొందుతూ కౌలు రైతు మృతి చెందిన ఘటన శనివారం జరిగింది. రెవెన్యూ, పోలీసు వర్గాల సమాచారం మేరకు పోతార్లంక గ్రామానికి చెందిన ఈడ్పుగంటి మురళీకృష్ణ (41) అనే కౌలు రైతు సుమారు 5.85 ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని పసుపు, కంద, అరటి తోటలు సాగు చేస్తున్నాడు. గత సంవత్సరం కృష్ణానదికి వచ్చిన భారీ వరదలకు పంటలను నష్టపోవడంతో పెట్టుబడులు రూపంలో తెచ్చిన అప్పులతో బాధపడుతున్నాడు. ఈ ఏడాది కూడా కౌలుకు తీసుకున్న పొలంలో మళ్లీ వాణిజ్య పంటలు సాగు చేస్తున్నాడు. ఆగస్టు నెలలో కృష్ణానదికి మళ్లీ వరదలు రావడం, దోనేపూడి వద్ద చిన్నరేవు వెంబడి కౌలుకు తీసుకున్న పొలంలోని పంటలు వరద నీటి పాలు కావడంతో తట్టుకోలేక ఈ నెల 17వ తేదీ రాత్రి కలుపు మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. గమనించిన కుటుంబ సభ్యులు పొన్నూరులోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స నిమిత్తం చేర్పించారు. పరిస్థితి విషమించడంతో శనివారం గుంటూరులోని వైద్యశాలకు తరలిస్తుండగా తెల్లవారుజామున అంబులెన్స్‌లో మృతి చెందాడు. ఆత్మహత్యకు గల కారణం వ్యవసాయ పెట్టుబడులు కోసం రూ.15 లక్షలకుపైగా అప్పులు అవ్వడం వల్లనేనని కుటుంబసభ్యులు చెప్పారు. మృతుడి సోదరుడు జయకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని వీఆర్వో సమక్షంలో పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం తెనాలి వైద్యశాలకు తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

● ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు శనివారం తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు వచ్చి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ప్రభుత్వం తరుపున అన్ని విధాలా ఆదుకుంటామని కుటుంబసభ్యులకు హామీ ఇచ్చారు. ఆయన వెంట మైనేని మురళీకృష్ణ, మాజీ సర్పంచ్ కొల్లి శివరామకృష్ణప్రసాద్, పలువురు పార్టీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

విద్యుత్‌షాక్‌తో వ్యక్తి మృతి

బాపట్లరూరల్, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): విద్యుత్‌షాక్‌తో వ్యక్తి మృతి చెందిన ఘటన శనివారం జరిగింది. వివరాల్లోకి వెళితే భర్తీపూడి గ్రామానికి చెందిన మనుబ్రోలు వెంకటేశ్వర్లు అనే వ్యక్తి తన ఇంట్లో వెల్డింగ్ వర్క్ చేపిస్తుండగా ప్రమాదవశాత్తు వెల్డింగ్ సామానుకు విద్యుత్ ప్రవహించటంతో వెంకటేశ్వర్లు విద్యుత్‌షాక్ తగిలి అక్కడక్కడే మృతి చెందాడు. ఈ ఘటనలో ఓ వ్యక్తికి గాయాలవ్వటంతో మెరుగైన వైద్యం కోసం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం బాపట్ల ఏరియా వైద్యశాలకు రూరల్ పోలీసులు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

సురవరం మృతి సీపీఐకి తీరని లోటు

రేపల్లె, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): భారత్‌కమ్యూనిస్టు పార్టీ అగ్రనాయకుడు సురవరం సుధాకర్‌రెడ్డి మృతి సీపీఐకి తీరని లోటని సీపీఐ రేపల్లె ఏరియా కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో సుధాకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ రేపల్లె రాష్ట్ర సమితి సభ్యులు రామాంజనేయులు, పి.బండారు శ్రీనివాసరావు, విప్పుమొలకల శ్రీనివాసరావు, ఓగులశెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పొగాకు రైతులను ఆదుకోవాలి

కర్లపాలెం, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : పొగాకు చివరి ఆకు వరకు కొనుగోలు చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిన అది నేటికి నెరవేరలేదని సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ గంగయ్య పేర్కొన్నారు. శనివారం స్థానిక కర్లపాలెం ఎఫ్‌సీఐ గౌడౌన్ పొగాకు కేంద్రం వద్ద ప్రజాసంఘాల నాయకులు, రైతులు నిరసన కార్యక్రమం చేపట్టారు. పొగాకు కేంద్రాలు అతి తక్కువ ధరకు పొగాకును కొనుగోలు చేస్తూ రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని వారు పేర్కొన్నారు. పొగాకులో నాణ్యత లోపమని అధికారులు చెబుతున్నారని రైతులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని రైతులు, ప్రజాసంఘాలవారు కోరుతున్నారు.

తగ్గిన వరద ఉధ్ధృతి..

● ముంపునకు గురై దెబ్బతింటున్న వాణిజ్య, కూరగాయ పైర్లు



కుళ్లిపోతున్న బెండ తోట



అరటి మొక్కలపై పేరుకుపోయిన ఒండ్రుమట్టి



దెబ్బతిన్న కాకర తోట

కొల్లూరు, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : కృష్ణానది వరద ఉధృతి శనివారం కొంత మేరకు తగ్గింది. గత 4 రోజులుగా తగ్గుతూ పెరుగుతూ ఉన్న వరద ప్రవాహం వల్ల లోతట్టు ప్రాంతాలతో పాటు కొన్ని చోట్ల మెరక భూముల్లో కూడా వరద నీరు పోటెత్తడంతో వాణిజ్య పంటలు, కూరగాయ పంటలు ముంపునకు గురయ్యాయి. శుక్రవారం సాయంత్రం నుంచి వరద ప్రవాహం తగ్గడంతో మెరక ప్రాంతాల్లో చేరిన వర్షపు నీరు నెమ్మదిగా బయటకు వెళుతుంది. రెండు, మూడు రోజులుగా కంద, పసుపు, అరటి పైర్లలో వరద నీరు నిలిచిపోవడంతో ఆయా పంటలు ఉరకెత్తి రూపురేఖలు కోల్పోతున్నాయి. పోతార్లంక, చింతల్లంక గ్రామాల పరిధిలో సాగు చేస్తున్న కూరగాయ పంటలు పొట్ల, బీర, బెండ, కాకర, దొండ తోటల్లోకి వరద నీరు చేరడంతో ఆయా తోటలన్ని పూర్తిగా దెబ్బతినిపోయాయి. ఇప్పటికే ఒడలిపోయి ఎండి కుళ్లిపోయే స్థితికి చేరుకున్నాయి. కొల్లూరు మండలం దోనేపూడి, భట్టిప్రోలు మండలం పెదపులివర్రు చప్టాలపై వరద నీటి ప్రవాహం కొనసాగుతుంది. చిన్న సన్న కారు రైతులు సాగు చేస్తున్న వాణిజ్య, కూరగాయ పంటలు ముంపునకు గురై దెబ్బతినిపోవడంతో రైతులు దిక్కుతోచని అయోమయ స్థితిలో పడ్డారు. ప్రభుత్వం దెబ్బతిన్న పంటలను పరిశీలించి తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

ప్రకాశం పంతులు జీవితం మార్గదర్శకం

● కలెక్టర్ జె.వెంకటమురళి



ప్రకాశం పంతులు చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న కలెక్టర్ , ఎమ్మెల్యే తదితరులు

బాపట్ల, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : నేటి సమాజానికి టంగుటూరి ప్రకాశంపంతులు మార్గదర్శకంగా నిలిచారని కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. టంగుటూరి జయంతి వేడుకలను కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో శనివారం నిర్వహించారు. ప్రకాశం పంతులు పటానికి ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మతో కలిసి కలెక్టర్ పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్‌వారి తుపాకులకు ఎదురొడ్డి గుండెచూపిన ధైర్యశాలి ప్రకాశం పంతులు సేవలు అనుసరణీయమని కలెక్టర్ పేర్కొన్నారు.

● టంగుటూరి ప్రకాశం పంతులు యువతరానికి స్ఫూర్తిగా నిలిచారని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ పేర్కొన్నారు. ప్రకాశంపంతులు ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ జి.గంగాధర్‌గౌడ్, ఆర్డీవో పి.గ్లోరియా, వివిధశాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

● బాపట్ల మున్సిపల్ కార్యాలయంలో సిబ్బందితో కలిసి కమిషనర్ జి.రఘునాథరెడ్డి ప్రకాశపంతులు పటానికి పుష్పాంజలి ఘటించారు. కార్యక్రమంలో డీఈ కృష్ణారెడ్డి, మేనేజర్ లక్ష్మయ్య, ఆర్‌వో పాల్గొన్నారు.

● బాపట్ల వ్యవసాయ కళాశాలలో అసోసియేట్‌డీన్ ప్రసూనారాణి సిబ్బందితో కలిసి ప్రకాశం పంతులు పటానికి పుష్పాంజలి ఘటించి సేవలను కొనియాడారు. బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

● కర్లపాలెం మండలం పెదగొల్లపాలెంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయిని సుభాషిణి, ఉపాధ్యాయులు ప్రకాశం పంతులు చిత్రపటానికి నివాళి అర్పించారు.

ప్రభుత్వ సర్వేలను సకాలంలో పూర్తి చేయాలి

● సమీక్షలో డీఎల్‌పీవో పద్మ

వేమూరు, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రవేశపెట్టిన సర్వేలపై ఉద్యోగులు అవగాహన కలిగి వాటిని సకాలంలో పూర్తి చేయాలని డీఎల్‌డీవో పద్మ ఆదేశించారు. శనివారం ఆమె వేమూరు పంచాయతీ కార్యాలయంలో అన్ని శాఖల సిబ్బందితో సర్వేల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధార్ క్యాంపులు, ఏఎన్‌ఎంల పని తీరు గ్రామాల్లో పారిశుధ్యం ఇంటి పనుల వసూలు పంచాయతీ ద్వారా వివరాల సేకరణ తదితర అంశాలపై చర్చించారు. సచివాలయాల్లో పని చేసే ఇంజనీరింగ్ అసిస్టెంట్లు డిప్యూటేషన్‌పై కలెక్టర్ ఆదేశాల మేరకు ఇతర గ్రామాలకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో తహసీల్దార్ సుశీల, ఇన్‌చార్జి ఎంపీడీవో శేఖర్, కార్యదర్శి భూపతిరెడ్డి, సచివాలయ సిబ్బంది, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

హౌస్ హోల్డ్ మ్యాపింగ్

వేమూరు, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు హౌస్ హోల్డ్ మ్యాపింగ్ ప్రక్రియను మూడు నెలల కాల పరిమితిలో పూర్తి చేస్తామని డీఎల్‌పీవో పద్మ పేర్కొన్నారు. శనివారం వేమూరు, బలిజేపల్లి గ్రామాల్లో పర్యటించిన ఆమె ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ, జీవో నెంబరు-2 ఆధారంగా సంక్షేమ పథకాల అమలు పరిచేందుకు హౌస్ హోల్డ్ మ్యాపింగ్ ఎంతో దోహదపడుతుందన్నారు. గతంలో గ్రామ పంచాయతీ పరిధిలో కుటుంబ జాబితాలో గుర్తించని కుటుంబానికి కొత్తగా మ్యాపింగ్ చేయడం జరుగుతుందన్నారు. 2019లో అప్పటి ప్రభుత్వం ప్రజా సాధికార సర్వే నిర్వహించి యువనేస్తం పథకాన్ని అమలు చేసిందని, అదే విధంగా హౌస్ హోల్డ్ మ్యాపింగ్ ద్వారా అనేక పథకాలను అమలు పరుస్తారని తెలిపారు. ఇందుకు సంబంధించిన సచివాలయ సిబ్బంది ద్వారా ముందుగా నివాస గృహాల కొలతల ప్రక్రియను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియను ఈ నెల 31 లోగా పూర్తి చేసే విధంగా సిబ్బందికి ఆదేశాలు జారీ చేసినట్లు వివరించారు.

అలవాటు వ్యసనంగా మారుతుంది.. అప్రమత్తంగా ఉండాలి

● పట్టణ సీఐ రాంబాబు



సమావేశంలో మాట్లాడుతున్న పట్టణ సీఐ రాంబాబు

బాపట్ల, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): సరదాగా ప్రారంభమయ్యే మత్తుమందు అలవాటు వ్యసనంగా మారటానికి ఎంతోకాలం పట్టదని కావున విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని పట్టణ సీఐ ఆర్ రాంబాబు హితవు పలికారు. బాపట్ల వ్యవసాయ కళాశాలలో ఈగల్‌టీమ్, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వినియోగం మత్తుపదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. సీఐ రాంబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మాదకద్రవ్య రహిత సమాజస్థాపన విద్యార్థుల ధ్యేయం కావాలని పిలుపునిచ్చారు. గంజాయి, గుడుంబా వంటి డ్రగ్స్‌కు ఒక్కసారి అలవాటు పడితే ఆ విషవలయం నుంచి బయటపడటం చాలా కష్టమని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ ప్రసూనారాణి, ఈగల్‌టీమ్ సభ్యులు దుర్గాప్రసాద్, సతీష్, కళాశాల అధ్యాపకులు ఎం.రమాదేవి, సి.సంధ్యారాణి, అబ్దుల్ సలాం, ఎన్‌సీసీ క్యాడేట్లు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇన్‌స్పైర్ నామినేషన్ తప్పనిసరి : డీఈవో



సమావేశంలో మాట్లాడుతున్నడ డీఈవో పురుషోత్తం

బాపట్ల, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : ఇన్‌స్పైర్ నామినేషన్ తప్పనిసరి అని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.పురుషోత్తం తెలిపారు. బాపట్ల విద్యాశాఖాధికారి కార్యాలయం నందు ఇన్‌స్పైర్‌పై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఇన్‌స్పైర్ మనక్-2025 రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియ కోసం మండల నోడల్ సైన్స్ ఉపాధ్యాయులకు నిర్వహించిన ఈ సమావేశంలో డీఈవో మాట్లాడుతూ ప్రతి ప్రాథమికోన్నత పాఠశాల నుంచి మూడు ప్రాజెక్టులను, ఉన్నత పాఠశాలల నుంచి 5 ప్రాజెక్టులను రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. తయారు చేసే ప్రాజెక్టులు నూతన ఆవిష్కరణలకు దారితీసే విధంగా ఉండాలన్నారు. బాపట్ల జిల్లాలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సెప్టెంబరు 15వ తేదీలోపు జిల్లా నుంచి గరిష్ఠంగా నామినేషన్‌లు నమోదయ్యేట్లు చర్యలు తీసుకోవాలన్నారు. మోడల్ సైన్స్ ఉపాధ్యాయులు వెంటనే తమ మండల్లాలోని అన్ని పాఠశాలలు రిజిస్టర్ అయ్యేటట్లు చూడాలని ఆదేశించారు. జిల్లా సైన్స్ అధికారి మహ్మద్ సాధిక్, నోడల్ టీచర్లు పాల్గొన్నారు.

సీఐటీయూ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి : మజుందార్

బాపట్ల, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : సీఐటీయూ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని జిల్లాప్రధాన కార్యదర్శి మజుందార్ పిలుపునిచ్చారు. ఈ విషయమై పట్టణంలోని ప్రజాసంఘాల జిల్లా కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన రేపల్లెలో పెద్దఎత్తున ర్యాలీ, బహిరంగ సభ జరుగుతుందని. సీఐటీయూ రాష్ట్ర నాయకులు హాజరవుతారని తెలిపారు. మహాసభలకు ప్రజానీకం తరలిరావాలని పిలుపునిచ్చారు.

శీలంవారిపాలెంలో 'స్వచ్ఛాంధ్ర'

బాపట్ల, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని శీలంవారిపాలెం సచివాలయం పరిధిలో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా మూడో శనివారం నిర్వహించ తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని కమిషనర్ జి.రఘునాథరెడ్డి సిబ్బందితో కలిసి వార్డులో నిర్వహించారు. రోడ్ల వెంట పిచ్చిమొక్కలు తొలిగించటంతోపాటు డ్రైనేజిలో పూడికతీత పనులు నిర్వహించారు. గృహయజమానులతో మాట్లాడి ప్రమాదకర వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

యూరియా, డీఏపీ కొరతలేదు.. పుకార్లు నమ్మవద్దు

● ఏడీఏ కె.ధనరాజు

బాపట్ల, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ పనులు చురుగ్గా సాగుతున్న నేపథ్యంలో యూరియా, డీఏపీ కొరత ఉందనే పుకారు నమ్మవద్దు అని ఏడీఏ కె.ధనరాజు తెలిపారు. ఏడీఏ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాపట్ల సబ్ డివిజన్ పరిధిలో 13,182 ఎకరాల్లో వరి సాగు అవుతుందన్నారు. పంటలకు సరిపడ ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. పిన్నిబోయినవారిపాలెం, ఈస్ట్ బాపట్ల, ఈతేరు, మూలపాలెం, కంకటపాలెం రైతు సేవాకేంద్రాల ద్వారా 80మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అందించారన్నారు. జీడీసీఎంఎస్, పీఏసీఎస్‌ల ద్వారా కూడా ఎరువులు పంపిణీ చేశారన్నారు. వ్యవసాయాధికారి, తహసీల్దార్, ఏఎస్‌ఐలు టీమ్‌గా ఉంటారన్నారు. సమావేశంలో వ్యవసాయాధికారి కె.శారద పాల్గొన్నారు.

యూరియా అక్రమ నిల్వలపై కఠిన చర్యలు

అమృతలూరు, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): కలెక్టర్ ఆదేశాల మేరకు యూరియా అక్రమ నిల్వలపై కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయశాఖ అధికారి హేమంత్‌భరత్‌కుమార్ తెలిపారు. శనివారం స్థానిక రైతు సేవాకేంద్రంలో అధికారులు, రైతులతో కలసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ప్రసుత్తం మార్కెట్లో యూరియా కృతిమ కొరతగా ఉందన్నారు. దీనిని అదుపు చేసేందుకు తహసీల్దార్, ఏవో, పోలీసు సిబ్బందితో కమిటీ ఏర్పాటు చేశారన్నారు. ఈ కమిటీ మండల పరిధిలో ఎరువుల దుకాణాలను తనిఖీ చేస్తుందన్నారు. ఎరువులు ఉంచుకుని రైతులకు ఇవ్వకపోతే వారి పై చర్యలు, కేసు నమోదు చేయడంతో పాటు లైసెన్స్ రద్దు చేస్తారన్నారు.

ఎరువుల దుకాణాలు తనిఖీ

చెరుకుపల్లి, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): మండలంలోని రిటైల్ ఎరువుల దుకాణాల్లో శనివారం విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల బృందంతో మండల వ్యవసాయ అధికారి ఎండీ ఫారూక్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూరియా స్టాక్ వివరాలు భౌతికంగా ఐఎఫ్ఎంఎస్ విధానంలో సరిపోల్చి చూసి ఎరువులను సరైన ధరకు అమ్ముతున్నారు లేదో బిల్లులు చెక్ చేశారు. కృత్రిమంగా కొరత సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలంలో ఉన్న రైతుసేవా కేంద్రాలు మార్కెట్ యార్డు కేంద్రాలు వ్యవసాయ సహకార పరపతి సంఘాల నందు వెంటవెంటనే రైతులకు కావాల్సిన ఎరువులు తెప్పిస్తామన్నారు.

పార్టీ అనుబంధ సంఘాల కమిటీల నియామకం

కొల్లూరు, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): పార్టీ అనుబంధ సంఘాల కమిటీలకు సంబంధించి నియామకాలను మండల అధ్యక్షుడు మైనేని మురళీకృష్ణ చేపట్టారు. శనివారం మధ్యాహ్నం కొల్లూరులోని ఎంప్లాయీస్ రిక్రియేషన్ క్లబ్‌లో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు విభాగం, తెలుగుమహిళా ఎస్సీ, ఎస్టీ, బీసీ సెల్, తెలుగుయువత తదితర అనుబంధ సంఘాలకు సంబంధించి కమిటీ సభ్యులను నియామకాలకు సంబంధించిన నివేదికను ఎమ్మెల్యే నక్కా ఆనందబాబుకు పంపుతున్నట్లు మైనేని తెలిపారు. భట్టిప్రోలు మండలంలోనూ మండల అనుబంధ గ్రామ కమిటీలను రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయి బాబా, మండల కన్వీనర్ వాకా శేషుబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఒక్కో కమిటీకి 10మంది సభ్యుల చొప్పున కమిటీల్లో అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం ఉండేలా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో భట్టిప్రోలు పీఏసీఎస్ ఛైర్మన్ పరుచూరి రమేష్, టీడీపీ నాయకులు రాయన ప్రసాదరావు, మోటూరి పుణ్యశ్రీనివాసరావు, మల్లికార్జునరావు, జొన్నాదుల వెంకటేశ్వరరావు, కనపర్తి సుందరరావు, జి.లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

● సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు : ఆర్డీవో

రేపల్లె, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆర్‌డీవో రామలక్ష్మీ అన్నారు. శనివారం పట్టణంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా అంకమ్మచెట్టు సెంటర్‌నందు ప్రజలకు అవగాహన ర్యాలీ రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది నిర్వహించారు. మున్సిపల్ అధికారులు అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాల్లో దోమల నివారణకు మందు చల్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.సాంబశివరావు, తహసీల్దార్ మోర్ల శ్రీనివాసరావు, ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్ర వాతావరణంతో స్వచ్ఛాంధ్ర : డీఎల్‌డీవో

వేమూరు, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో పరిశుభ్ర వాతావరణ ద్వారా స్వచ్ఛాంధ్ర సంకల్పం సిద్ధిస్తుందని డీఎల్‌డీవో పద్మ అన్నారు. శనివారం వేమూరులో పంచాయతీ కార్యదర్శి భూపతిరెడ్డి అధ్యక్షతన స్వర్ణాంధ్ర - స్వచ్ఛంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆమె ర్యాలీలో పాల్గొని గ్రామంలో పారిశుద్ధ్యాన్ని పరిశీలించారు. విద్యార్థులు ఉద్యోగులతో స్వచ్ఛంధ్ర,- స్వర్ణాంధ్ర సాధనకు ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుశీల, ఇన్‌చార్జి ఎంపీడీవో శేఖర్, పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. కుచ్చెళ్లపాడులో సర్పంచ్ గాజుల వెంకటసుబ్బయ్య అధ్యక్షతన ర్యాలీ నిర్వహించారు.

రీసర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

● త్వరలో ఫేజ్-3 రీసర్వే ప్రారంభం : ఆర్డీవో రామలక్ష్మి

వేమూరు, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): సొంత భూములు కలిగి ఎంతో కాలం నుంచి ఆ భూమికి సంబంధించిన సమస్య పరిష్కారం కావాలంటే ప్రభుత్వం చేపట్టిన భూరీసర్వే ద్వారా సులభంగా పరిష్కారం చేసుకోవచ్చునని ఆర్డీవో రామలక్ష్మి పేర్కొన్నారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో భూ రీసర్వే సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు నిబంధనలకు అనుగుణంగా డివిజన్‌లో ఇంతవరకు నిర్వహించిన ఫేజ్-1, ఫేజ్-2 సర్వేలో 18 గ్రామాలను ఎంచుకున్నామన్నారు. ఇందులో రెండు గ్రామాలు మాత్రం సాంకేతిక లోపాల వల్ల పూర్తి కాలేదన్నారు వాటిని వారం లోగా పూర్తి చేస్తామన్నారు. మిగిలిన 68 గ్రామాల్లో ఫేజ్-3 ద్వారా ప్రారంభించేందుకు ముందుగా రికార్డులను పకడ్బందీగా ఏర్పాటు చేస్తామన్నారు. ఇందులో భాగంగా మండలాల స్థాయిలో రెవెన్యూ సిబ్బందికి అవగాహన కల్పిస్తున్నామన్నారు. సమావేశంలో తహసీల్దార్ సుశీల, సర్వేయర్లు, వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది హాజరయ్యారు.

ప్లాస్టిక్ వ్యర్థాలతో పొంచివున్న ప్రమాదం

● బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ ప్రసూనారాణి



ర్యాలీ ప్రారంభిస్తున్న వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ ప్రసూనా రాణి

బాపట్ల, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ వ్యర్థాలతో ప్రమాదం పొంచి ఉందని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ పి.ప్రసూనారాణి తెలిపారు. ఈ విషయమై శనివారం కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన అసోసియేట్ డీన్ మాట్లాడుతూ ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌లను, వస్తువులను విచ్చలవిడిగా వాడటం వల్ల వాతావరణ సమతుల్యత దెబ్బతింటుందన్నారు. ప్రజల ఆరోగ్యంపై, పర్యావరణంపై తీవ్రప్రభావం చూపుతుందన్నారు. గాలి, నీరు, మట్టి వంటివి ప్లాస్టిక్ వ్యర్థాలతో కలుషితమౌతున్నాయని తద్వారా ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. కావున పర్యావరణానికి పెనుసవాల్‌గా మారిన ప్లాస్టిక్ వినియోగాన్ని ప్రజలు తగ్గించుకునేందుకు అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్లాస్టిక్ నిర్మూలిద్దాం-పర్యావరణాన్ని పరిరక్షిద్దాం, ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా గుడ్డసంచులు, జనపనారసంచులు వాడుదాం అంటూ ఫ్లేకార్డులు చేతపట్టుకొని పెద్దపెట్టున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులు మానవహారంగా ఏర్పడ్డారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ ఎం.రమాదేవి, డాక్టర్ సి.సంధ్యారాణి, డాక్టర్ బి.రవీంద్రరెడ్డి, డాక్టర్ అబ్దుల్ సలీం, డాక్టర్ జి.వినయ్‌కుమార్, బోధన,బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

● కర్లపాలెం, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కొత్తనందాయపాలెంలో ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు, సర్పంచ్ ఆట్ల వెంకటేశ్వరమ్మలు స్వర్ణాంధ్ర స్వచ్ఛదివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గ్రామంలో పరిసరాల శుభ్రత గురించి ప్రజలకు తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

● కర్లపాలెం మండలపరిషత్ వద్ద కర్లపాలెం పంచాయతీ ఆధ్వర్యంలో మండలస్థాయి అధికారులు స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛదివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ, ర్యాలీ నిర్వహించారు.

జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగించుకోవాలి

● మండల న్యాయ సేవాధికార కమిటీ ఛైర్మన్ కె.శ్యాంబాబు

బాపట్ల, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): జిల్లా న్యాయ సేవాధికార సంస్థ గుంటూరు ఆధ్వర్యంలో బాపట్ల కోర్టుల సముదాయం సెప్టెంబరు 13వ తేదీన జాతీయ లోక్‌అదాలత్ నిర్వహిస్తున్నట్లు మండల న్యాయ సేవాధికార కమిటీ ఛైర్మన్ కె.శ్యాంబాబు తెలిపారు. న్యాయ స్థానాల పరిధిలోని కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకొని వివాదాలను శాంతియుతంగా రాజీ చేసుకొని పరిష్కరించుకోవాలని ఆయన కోరారు.

ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు : పట్టణ సీఐ

బాపట్ల, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని సీఐ ఆర్.రాంబాబు తెలిపారు. శనివారం రాత్రి సిబ్బందితో కలిసి ఆయన ప్రధాన కూడళ్లల్లో పర్యటించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న వాటిని గుర్తించి తగిన చర్యలు చేపట్టారు. ప్రజలు, వ్యాపారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు



చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్‌కట్ చేస్తున్న జనసేన పార్టీ నాయకులు గాదె వెంకటేశ్వరరావు, కమతం సాంబశివరావు

రేపల్లె, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): సేవాతత్పరులు, సినీనటుడు చిరంజీవి ఆశయాలను యువత పునికి పుచ్చుకోవాలని జనసేనపార్టీ నాయకులు గాదె వెంకటేశ్వరరావు, కమతం సాంబశివరావులు అన్నారు. పట్టణంలోని ప్రత్తిపాటి సీతారామయోగిని కల్యాణమండపంలో చిరంజీవి 70వ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్‌కట్‌చేసి అభిమానులకు మిఠాయిలను పంచిపెట్టారు. అనంతరం నియోజకవర్గ పరిధిలో కాపుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమతం సాంబశివరావు మాట్లాడుతూ గతంలో కాపు వనసమారాధన మూడుసార్లు విజయవంతంగా నిర్వహించామన్నారు. కార్యక్రమంలో చందు సాంబశివరావు, ఆర్.మహేష్, డి.సాంబశివరావు, ఎస్.రామచంద్రరావు, ఆర్.జానకిరామయ్య, డి.శంకర్, జీ.వెంకటగిరిధర్, ఎం.వెంకటసుబ్బారావు, వి.వెంకటేశ్వరరావు, వి.లక్ష్మీజీ, ఆర్.సురేష్, ఆర్.పాపారావు, సి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి, డీఆర్వో, నజీనా బేగం

ప్రకృతి నచ్చేలా పండగను జరుపుకుందాం

● కలెక్టర్ నాగలక్ష్మి

గుంటూరు(తూర్పు), ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): పర్యావరణ హితంగా వినాయక చవితి ఉత్సవాలను జరుపుకోవాలని కలెక్టర్ నాగలక్ష్మి పిలుపునిచ్చారు. కాలుష్య నియంత్రణ మండలి రూపొందించిన 'సహజ రంగులతో చేసిన మట్టి ప్రతిమలతో.. పర్యావరణ అనుకూల వినాయక చవితి జరుపుకుందాం' పోస్టర్లను శనివారం కలెక్టరేట్‌లో ఆమె ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కృత్రిమ రంగులు, రసాయనాలు, థర్మకోల్ వంటి వినియోగంతో పర్యావరణానికి ముప్పు ఏర్పడుతుందన్నారు. భావితరాలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలంటే పర్యావరణ హిత మార్గాలను అనుసరించాలన్నారు. ప్రకృతి శోభతో ఆధ్యాత్మిక వాతావరణంలో పండుగను జరుపుకోవాలని సూచించారు. పర్యావరణ ఇంజనీరు నజీనా బేగం మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాల్లో మట్టి ప్రతిమలనే పూజించాలని కోరారు. అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని స్వచ్ఛంద సంస్థలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో షేక్ ఖాజావలీ, సీపీఓ శేషశ్రీ పాల్గొన్నారు.

దళారే.. ధర నిర్ణేత

● నిమ్మ మార్కెట్‌లో రైతుకు గిట్టుబాటు ప్రశ్నార్థకం
● ప్రత్యామ్నాయం చూసుకుంటున్న కర్షకులు
● తగ్గిపోతున్న నిమ్మ సాగు విస్తీర్ణం



తెనాలి క్రైం, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): తెనాలి నిమ్మకాయల మార్కెట్ యార్డులో దళారీ వ్యవస్థ ఓడల మర్రిలా వేళ్లూనుకుంది. దళారులు చెప్పిన ధరకే రైతు పంట అమ్ముకోవాల్సిన దుస్థితి నెలకొంది. తెనాలి, చుండూరు, దుగ్గిరాల మండలాల పరిధిలో రెండు వేల మంది నిమ్మరైతులున్నారు. గతంలో పది వేల ఎకరాల మేర నిమ్మ తోటలు సాగు చేసేవారు. ప్రస్తుతం 6 నుంచి 8 వేల ఎకరాలకే నిమ్మసాగు పరిమితం అయింది. ఇక్కడి నిమ్మకాయలు దేశ వ్యాప్తంగా ప్రసిద్ధి. నిమ్మ పంటకి అనుకూలమైన సాగు భూములు ఈ ప్రాంతంలో ఉండడంతో కాయ నాణ్యత, రసం దిగుబడి అధికంగా ఉంటుంది. రాష్ట్రంలో ఏలూరు, గూడూరు, పొదలకూరు, తెనాలి, రాజమండ్రి ప్రధాన నిమ్మ మార్కెట్‌లు. తెనాలి మార్కెట్‌లో రైతుకు మిగిలిన మార్కెట్‌లలో ఏ ధర పలుకుతుందో అన్న సమాచారం కూడా దళారులు, వ్యాపారులు, అధికారులు తెలియనివ్వడం లేదు. దీనితో ఇక్కడ దళారే పంట ధర నిర్ణేత. ఇక్కడ మార్కెట్‌లో కమీషన్, తూకం, తరుగుదలలో కూడా రైతు కళ్ల ముందే మోసం జరుగుతుంది. దీనిపై రైతు మాట్లాడలేని పరిస్థితి. కాయ పండించి తోటల నుంచి మార్కెట్‌కు తీసుకు రావడమే.. గిట్టుబాటు ధర రైతు చేతుల్లో ఉండదు. గిట్టుబాటు కావడం లేదని పచ్చికాయను తిరిగి రైతు ఇంటికి తీసుకు వెళ్లలేని పరిస్థితి. నిమ్మతోట ఏడాదిలో రెండుమూడు కాపులు ఇస్తుంది. అందులో ఏదో ఒక సారి మాత్రమే రైతుకు గిట్టుబాటు ధర వస్తుంది. పెరిగిన పెట్టుబడులు, అధిక కూలి కారణంగా ఒక్కోసారి తోటల్లోనే కాయలు కోయకుండా వదిలేస్తున్న పరిస్థితులు ఇటీవల అనేక సార్లు రైతులు ఎదుర్కొన్నారు. రైతులు నష్టాలు భరించలేక తోటలు తొలగించి ఇతర పంటల వైపు మొగ్గు చూపుతున్నారు. దళారీ వ్యవస్థకు చెక్ పెట్టి.. తెనాలి ప్రాంతంలోనే నిమ్మకాయ ఉప ఉత్పత్తుల పరిశ్రమలను ప్రభుత్వం ప్రోత్సహించాలని సంగం జాగర్లమూడికి చెందిన రైతు నాయకుడు కె.రమేష్‌బాబు అభిప్రాయం వ్యక్తం చేశారు. దీంతో స్థానికంగా తోటల విస్తీర్ణం పెరగడమే కాక రైతులకు మంచి ధర లభిస్తుందని పేర్కొన్నారు.



తెనాలి మార్కెట్ యార్డు

క్షీర రామలింగేశ్వర స్వామిని దర్శించిన జస్టిస్ కృష్ణమోహన్ దంపతులు



జస్టిస్ బీ కృష్ణ మోహన్, వసంతలక్ష్మీ దంపతులకు పండితాశీర్వాదం

పాలకొల్లు అర్బన్, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులోని క్షీర రామలింగేశ్వర స్వామిని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణ మోహన్, వసంతలక్ష్మి దంపతులు శనివారం దర్శించుకున్నారు. జస్టిస్ కృష్ణమోహన్ దంపతులకు ఆలయ మర్యాదలతో అధికారులు, అర్చకులు పూర్ణ కుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం న్యాయమూర్తి దంపతులకు అర్చక స్వాములు వేదాశీర్వచనం గావించారు. వారికి స్వామివారి శేష వస్త్రాన్ని, చిత్రపటాన్ని అందజేశారు.

ద్వారకా తిరుమల శ్రీవారి సేవలో జస్టిస్ సుజాత



జస్టిస్ సుజాతకు స్వామివారి చిత్రపటాన్ని బహూకరిస్తున్న ఈవో మూర్తి

ద్వారకాతిరుమల, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): ఏలూరు జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీవారి ఆలయాన్ని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వడ్డిబోయన సుజాత శనివారం సందర్శించారు. ఆలయానికి కుటుంబ సమేతంగా విచ్చేసిన ఆమెకు అర్చకులు, దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. బంగారు వాకిలి నుంచి లోనికి వెళ్లి స్వామి, అమ్మవార్లను దర్శించి, ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు వేద ఆశీర్వచనం అందించారు. ఆలయ ఈవో ఎన్వీ సత్యనారాయణమూర్తి స్వామి, అమ్మవార్ల చిత్రపటాన్ని, ప్రసాదాలను అందజేశారు.



రీజనల్ డైరెక్టర్ హరికృష్ణకు వినతి పత్రం అందజేస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు రజాక్ తదితరులు


సీనియార్టీ జాబితా తయారు చేయాలి

● మునిసిపల్ ఆర్డీకి సచివాలయ ఉద్యోగుల విజ్ఞప్తి

గుంటూరు సిటీ, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): గుంటూరు జోనల్ పరిధిలోని వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సీనియారిటీ జాబితా వెంటనే తయారు చేయాలని ఆంధ్రప్రదేశ్ గ్రామ/వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ అబ్దుల్ రజాక్ విజ్ఞప్తి చేశారు. శనివారం గుంటూరు పట్టణంలోని మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ రీజినల్ డైరెక్టర్ ఎస్.హరికృష్ణను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగుల సీనియార్టీ జాబితాను జూలై 31వ తేదీలోపు రూపొందించాలని మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ ఆదేశాలు ఇచ్చినప్పటికీ, అనేక చోట్ల జాబితాను రూపొందించలేదని ఆరోపించారు. త్వరితగ తిన పారదర్శకంగా సీనియార్టీ జాబితాను సిద్ధం చేసి, వార్డు సచివాలయ ఉద్యోగులకు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగ సంఘాల నేతల విజ్ఞప్తిపై రీజినల్ డైరెక్టర్ హరికృష్ణ స్పందిస్తూ పది రోజుల్లోపు గుంటూరు రీజియన్ (ఉమ్మడి గుంటూరు, ఉమ్మడి నెల్లూరు, ఉమ్మడి ప్రకాశం జిల్లాలు) పరిధిలోని జాబితాను రూపొందిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిసింది. అభ్యంతరాలను పరిగణలోకి తీసుకొని, తుది సీనియార్టీ జాబితాను మునిసిపల్ డైరెక్టర్ కార్యాలయానికి, ఉద్యోగులకు అందిస్తామని వెల్లడించినట్లు సమాచారం. సంఘ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పార్థా మధు, నాయకులు అంకారావు, సందీప్ పాల్గొన్నారు.

సాగర్ జలాశయానికి కొనసాగుతున్న వరద

◆ 26 క్రస్ట్‌గేట్ల ద్వారా నీటి విడుదల



విజయపురిసౌత్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ జలాశయానికి శ్రీశైలం నుంచి భారీగా వరద ప్రవాహం కొనసాగుతోంది. శనివారం శ్రీశైలం నుంచి 4,09,193 క్యూసెక్కుల వరద నీరు వస్తుండడంతో ప్రాజెక్ట్ అధికారులు 26 క్రస్ట్‌గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయం నీటిమట్టం 584.50 అడుగులు ఉంది. ఇది 295.99 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 9,019, ఎడమ కాలువ ద్వారా 7,518, ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 29,232, 26 క్రస్ట్‌గేట్లను 10 అడుగుల మేర ఎత్తి 3,60,724 ఎస్ఎల్‌బీసీ ద్వారా 2400, ఎల్ఎల్‌సీ ద్వారా 300 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో 4,09,193 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.


పులిచింతలకు 4,01,905 క్యూసెక్కులు



18 క్రస్ట్ గేట్లద్వారా విడుదలవుతున్న నీరు

రెంటచింతల, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): సత్రశాలలోని కృష్ణానదిపై నిర్మించిన నాగార్జునసాగర్ టెయిల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టు నుంచి దిగువన ఉన్న పులిచింతలకు 4,01,905 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నట్లు ఎస్ఈ కె.వెంకటరమణ, ఈఈలు సుబ్రహ్మణ్యం, నాగరాజు తెలిపారు. 20 గేట్లకు గాను 13 రేడియల్ క్రస్ట్ గేట్లను 4.5 మీటర్లు, 5 గేట్లను 4 మీటర్ల మేర ఎత్తి నీటిని విడుదల చేస్తున్నామన్నారు. ఎగువన సాగర్ నుంచి 3,90,849 క్యూసెక్కుల నీరు వస్తుందన్నారు. రిజర్వాయర్‌లో 73.94 మీటర్ల మేర నీరుండగా ఈ నీరు 6.450 టీఎంసీలకు సమానమన్నారు.విద్యుదుత్పత్తి నిలిపి వేశామన్నారు.

మొదటి ప్రమాద హెచ్చరిక ఉపసంహరణ



ప్రకాశం బ్యారేజి దిగువకు విడుదల అవుతున్న కృష్ణానది వరదనీరు

తాడేపల్లి టౌన్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల తగ్గించడంతో ప్రకాశం బ్యారేజి వద్ద కృష్ణా నది వరద ఉధృతి క్రమేపీ తగ్గుతోంది. ఎగువన ఉన్న పులిచింతల ప్రాజెక్టుతోపాటు కీసర, మున్నేరు, వెలగలేరు, తదితర ప్రధాన వాగుల నుంచి 3,92 715 క్యూసెక్కుల వరదనీరు శనివారం ఇన్‌ఫ్లోగా నమోదు అవుతున్నట్టు ఇరిగేషన్ శాఖ జేఈ రాజేష్ తెలిపారు. బ్యారేజి రిజర్వాయర్‌లో 12 అడుగుల నీటిమట్టం కొనసాగుతుండగా దిగువకు 3,75,125 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. అలాగే తూర్పు డెల్టా కాలువకు 10,0 82, పశ్చిమ డెల్టాకు 7,508 క్యూసెక్కులు వదులుతుండగా గుంటూరు చానల్‌కు నీటి విడుదల నిలిపివేసినట్టు జేఈ తెలిపారు. వరద ఉధృతి తగ్గుతుండడంతో మొదటి ప్రమాద హెచ్చరికను ఉపసంహరించినట్లు జేఈ తెలిపారు.

అప్పుల భారం..

సర్పంచ్, ఉప సర్పంచ్ ఆత్మహత్య

● చిన్నలింగాయపాలెంలో విషాద ఛాయలు



గురిందపల్లి యోహాను (ఫైల్)



గిరిబాబు (ఫైల్)

కాకుమాను, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని చిన్నలింగాయపాలెంలో సర్పంచ్, ఉప సర్పంచ్‌లు ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఇద్దరు ప్రజా ప్రతినిధులు ఒకే రోజు మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఎస్ఐ పృధ్వీ ఏకనాథ్ వివరాల ప్రకారం.. 2021లో సర్పంచ్‌గా గురిందపల్లి యోహాను(43) గెలుపొందారు. ఉప సర్పంచ్‌గా సీహెచ్ గిరిబాబు ఎన్నికయ్యారు. సర్పంచ్ యోహాను 8 ఎకరాల కౌలు పొలంలో వరి సాగు చేస్తూ రూ.5 లక్షల వరకు అప్పు చేశారు. అప్పు తీర్చే మార్గం లేక గత గురువారం పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో అతనిని చికిత్స నిమిత్తం పొన్నూరులోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు. వైద్య సేవలు అందించినప్పటికి ఫలితం లేకపోయింది. భార్య మార్తమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఉప సర్పంచ్ సీహెచ్ గిరిబాబు కూడా వ్యవసాయం కోసం అధిక మొత్తంలో చేసిన అప్పులు తీర్చే మార్గం లేక అదే రోజు పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశారు. పొన్నూరులోని అదే ఆసుపత్రికి అతనిని తరలించారు. అక్కడ నుంచి గుంటూరులోని ఓ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించారు. శవ పంచనామా అనంతరం మృతదేహాలను శనివారం గ్రామానికి తరలించారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు ఇద్దరి మృతదేహాలను సందర్శించి, నివాళులర్పించారు. యోహాను, గిరిబాబుల మృతి పార్టీకి తీరనిలోటు అని విచారం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని

భర్త హత్య

❖ నమ్మకంగా తీసుకువెళ్లి చంపిన ప్రియుడు

బొల్లాపల్లి, గుంటూరు, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : వివాహేత సంబంధానికి అడ్డుగా ఉన్నాడనే కారణంతో ప్రియుడు, ప్రియురాలు కలిసి భర్తనే హతమార్చిన ఘటన నల్లపా డు పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగు చూసిం ది. గోరంట్లకు చెందిన మున్నంగి ప్రదీప్‌ను గోరంట్ల మేరీప్రియ నగర్‌కు చెందిన యాదాల సాంబశివరావు గొంతు నులిమి హత్య చేశాడు. నల్లపాడు పోలీస్ స్టేషన్‌లో నమోదైన మిస్సింగ్ కేసులో మిస్టరీని పోలీసు లు ఛేదించారు. పోలీసుల కథనం మేరకు.. యాదాల సాంబ శివరావుకు గోరంట్లకు చెందిన మున్నంగి మరియమ్మతో కొంతకాలంగా వివాహేతర సంబంధం కొనసాగుతుంది. మరియమ్మ భర్త బేల్దారి ప్రదీప్ మద్యానికి బానిసై ఆమెను ఇబ్బంది పెడుతున్నాడు. అలాగే తన వివాహేత సంబంధానికి భర్త అడ్డుగా ఉండడంతో ఎలాగైనా అడ్డు తొలగించు కోవాలని మరియమ్మ భావించింది. ప్రియుడు యాదాల సాంబశివరావు ఈ నెల 20న ప్రదీప్‌కు ఫోన్ చేసి తమ స్వగ్రామం వెనిగ ళ్ళలో ఇంటికి రేకులు వేయాలం టూ కోరాడు. ప్రదీప్‌ను సాంబ శివరావు ఆటోలో ఎక్కించుకొని చిలకలూరిపేట మీదుగా వినుకొండ వైపు వెళ్లాడు. ఈ క్రమంలో ప్రదీప్‌కు మద్యం తాగించి, వెల్ల టూరు వెళ్లే రోడ్డులో నెహ్రూ సాగర్ తండా వైపు వెళ్లే మట్టి రోడ్డులోకి తీసుకెళ్లాడు. ఆటోలో ఉన్న పాత లుంగీతో.. ప్రదీప్ మెడకు ఉరి బిగించి హత్య చేశాడు. మృతదేహాన్ని అక్కడే రోడ్డు పక్కన వదిలి పరారయ్యాడు. అక్కడ నుంచి వస్తూ మరియమ్మకు ఫోన్ చేసి విషయం చెప్పాడు. కానీ, ప్రదీప్ హత్య విషయం పోలీసులకు తెలిసి ఉంటుందని భావించిన నిందితుడు భయంతో.. నేరుగా గోరంట్ల వీఆర్వో సెబాస్టియన్‌ను కలసి అసలు విషయం చెప్పాడు. వీఆర్వో ఫిర్యాదు మేరకు నల్లపాడు పోలీసులు హత్య కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. సాంబశివరావు, మరియమ్మను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.



ప్రదీప్ కుమార్ మృతదేహం



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న గుంటూరు సౌత్ జోన్ డీఎస్పీ భానోదయ

రైళ్లకు క్విక్ వాటరింగ్ ఎప్పుడు?

● 200 - 250 కిలోమీటర్లకు ఒక వాటరింగ్ స్టేషన్ ఉండాల్సిందే
● గుంటూరు-సికింద్రాబాద్, తిరుపతి-గుంటూరు సెక్షన్లలో ఏవని కాగ్ ప్రశ్న

గుంటూరు, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): రైల్వే బోర్డు ఉత్తర్వుల ప్రకారం 200 నుంచి 250 కిలోమీటర్ల దూరంలో రైళ్లకు తప్పనిసరిగా వాటరింగ్ స్టేషన్ ఉండాలన్న నిబంధన గుంటూరు రైల్వే డివిజన్‌లో అమలు కావడం లేదు. సికింద్రాబాద్‌లో రైలు బయలుదేరితే గుంటూరుకు వచ్చేంత వరకు మార్గ మధ్యలో వాటరింగ్ సదుపాయం లేదు. అయితే అప్పటికే రైళ్లు 281 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తున్నాయి. ఈ కారణంగా రైళ్లలో నీళ్లు అయిపోయి టాయ్‌లెట్స్‌కు వెళ్లడానికి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. తిరుపతి - గుంటూరు సెక్షన్‌లోనూ ఇదే పరిస్థితి. మధ్యలో గూడూరులో వాటరింగ్ సదుపాయం ఉన్నా.. అక్కడి నుంచి బయలుదేరే రైళ్లలో మాత్రమే నింపుతున్నారు. దీంతో దాదాపుగా 380 కిలోమీటర్ల దూరం ప్రయాణించేంత వరకు నీటి సదుపాయం ఉండటం లేదు. ఈ రెండు విషయాలను కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా సంస్థ తాజాగా విడుదల చేసిన నివేదికలో ప్రస్తావించింది.

ప్రయాణికుల నుంచి ఫిర్యాదులు..

కాగ్ దేశ వ్యాప్తంగా రైళ్లలో క్విక్ వాటరింగ్‌పై ఇటీవలే అధ్యయనం చేసింది. ఈ నెల 20న తన నివేదికని కేంద్ర ప్రభుత్వానికి అందజేసింది. అందులో సికింద్రాబాద్ - గుంటూరు, తిరుపతి - గుంటూరు సెక్షన్లను ప్రత్యేకించి ప్రస్తావించింది. రైలు బోగీలలో నీటి సదుపాయం అనేది తప్పనిసరి. అయితే ఇటీవల కాలంలో రైళ్లలో నీరు అందుబాటులో ఉండడం లేదని తరచుగా ఫిర్యాదులు అందుతున్నాయి. నీరు నింపకుండా ఏ ఒక్క ట్రైన్‌ని నడపడానికి వీల్లేదని రైల్వేబోర్డు స్పష్టంగా ఆదేశాలు జారీ చేసింది. ప్రత్యేక రైళ్లు గంటల తరబడి ఆలస్యంగా ప్రయాణిస్తుంటాయి. వాటిల్లో నీటి వినియోగం ఎక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో తప్పనిసరిగా 200 - 250 కిలోమీటర్ల దూరానికి నీటిని బోగీలపైన ఉండే ట్యాంకుల్లోకి నింపాల్సిందే.

ప్రతిపాదనలు వెళ్లినా..

నడికుడి రైల్వేస్టేషన్‌లో క్విక్ వాటరింగ్ సదుపాయం కల్పించాలని ప్రతిపాదనలు వెళ్లినా.. ఇప్పటి వరకు కార్యరూపం దాల్చలేదు. ఈ స్టేషన్‌కు కేవలం 12 కిలోమీటర్ల దూరంలోనే కృష్ణా నది ఉంది. ఏడాది పొడవునా నీటి సదుపాయం ఇక్కడ అందుబాటులో ఉంటుంది. అయినప్పటికీ రూ.10 కోట్లు ఖర్చు చేసి క్విక్ వాటరింగ్ సదుపాయాన్ని రైల్వే శాఖ కల్పించలేకపోతోంది. అలానే ఇటీవలే రైలు సర్వీసులకు తెరిచిన రొంపిచర్ల, నెమలిపురి మార్గంలోనూ వాటరింగ్ సదుపాయం ఎక్కడా లేదు. సికింద్రాబాద్‌లో రైలు బయలుదేరితే దిగువమెట్ట వెళ్లేంత వరకు నీటిని నింపే అవకాశం లేదు. దీని వల్ల కూడా ఆ మార్గంలో రైళ్లను నడపడానికి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్ రైలు తిరుపతిలో బయలుదేరితే గుంటూరు వరకు వాటరింగ్ స్టేషన్ లేదు. మార్గమధ్యలో గూడూరులో సదుపాయం ఉన్నప్పటికీ జోన్ అనుమతి ఇవ్వడం లేదు. అలానే సాయంత్రం వేళ గుంటూరు నుంచి కాచీగూడకు బయలుదేరే రైలుకు కూడా మార్గమధ్యలో దిగువమెట్ట, కర్నూలులో వాటరింగ్ సదుపాయం ఉన్నా జోన్ ఇవ్వకపోవడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నరసపూర్ - హుబ్లీ అమరావతి ఎక్స్‌ప్రెస్, షాలిమార్ - వాస్కోడిగామా ఎక్స్‌ప్రెస్‌లకు కూడా దిగువమెట్టలో గుంటూరు వైపు నుంచి వెళ్లేటప్పుడు వాటరింగ్ చేయడం లేదు. కాగ్ రిపోర్టు నేపథ్యంలో ఇప్పటికైనా క్విక్ వాటరింగ్ సదుపాయాన్ని నడికుడి, నంద్యాల, దిగువమెట్టలో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.



రైళ్లకు చేసే క్విక్ వాటరింగ్ సిస్టం

అవీ..ఇవీ..

చీరాల్లో కాకరేపుతున్న ఆస్పత్రి వివాదం

- విమర్శలు, ప్రతి విమర్శలతో మాటల యుద్ధం
- పోలీస్‌స్టేషన్‌కు చేరిన పంచాయితి

చీరాల, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : చీరాల పట్టణంలోని ఓ ఆస్పత్రి నిర్వహణ వ్యవహారం కాకరేపుతోంది. భవనం యజమాని, హాస్పిటల్స్ మేనేజింగ్ డైరక్టర్‌లు ఒకరిపై ఒకరు విమర్శలు ప్రతి విమర్శలు చేసుకుంటూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టారు. అదేవిధంగా పోలీసులను ఆశ్రయించడంతో ఈ అంశంపై పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది.

ఆదిలో అందరివారే..ఇప్పుడేమో ఎవరికి వారే..

2013లో భవనంలో సదరు భవనంలో అద్దెకు నిర్ణయించుకున్నారు. అనంతరం ఇరువురు అన్ని రంగాల్లో ముందుంటూ లావాదేవీలు నిర్వహించుకున్నారు. ఈక్రమంలో చాలా వరకు ఈ ఇద్దరు పట్టణంలో పేరు గడించారు. అయితే కాలక్రమేణ భవనంకు సంబంధించిన అద్దె విషయంలో ఇద్దరి మధ్య విభేధాలు చెలరేగాయి. అద్దె బకాయి ఒకరేమో రూ.2కోట్లు అంటుంటే మరొకరు రూ.25 లక్షలే అంటూ పలుమార్లు పంచాయతీలు కూడా నిర్వహించారు. అయతే అవి సఫలం కాలేదు. దీంతో ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పిస్తు రోడ్డెక్కారు. అంతేకాకుండా ఒకరిపై ఒకరు జిల్లా అధికారులకు. రాజకీయ నేతలకు ఫిర్యాదులు చేసుకుంటూ వచ్చారు.

ఈ క్రమంలో అద్దెచెల్లించడం లేదని భవనం యజమాని ఆస్పత్రికి తాళాలు వేయించాడు. ఈ క్రమంలోనే భవనం యజమాని, ఆస్పత్రి నిర్వాహకుడు ఒకరినొకరూ దూషించుకుంటూ స్థానికంగా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టడం వైరల్‌గా మారింది. దీనిపైవారు ఇరువురు వన్‌టౌన్ పోలీసులను ఆశ్రయించారు. అయితే దీనిపై ప్రస్తుతం విచారణ చేస్తున్నారు. చివరకు ఈ వివాదం ఎటువైపు వెళుతుందోనని స్థానికంగా చర్చ నడుస్తోంది.

విద్యార్థులకు క్రీడాదుస్తుల అందజేత



క్రీడాదుస్తులను ఆవిష్కరిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ కోటేశ్వరమ్మ

అద్దంకిటౌన్, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): అద్దంకిలోని శ్రీ ప్రకాశం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు శనివారం క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. గతంలో కళాశాలలో పిడిగా పనిచేసిన కె. డేవిడ్‌రాజు విద్యార్థులకు క్రీడా దుస్తులను సమకూర్చారు. ప్రిన్సిపాల్ ఈ. కోటేశ్వరమ్మ దుస్తులను ఆ విష్కరించారు. విద్యార్థులకు క్రీడలలోను ఆసక్తిని పెంచుకుని ముందుండాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు రాజేశ్వరమ్మ, పద్మవతి, బుజ్జిబాబు, ఆనంద్‌బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

సీనియర్ సివిల్ న్యాయాధికారి నాగవెంకటలక్ష్మి



అధికారులతో మాట్లాడుతున్న న్యాయాధికారి నాగవెంకటలక్ష్మి

అద్దంకి, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): ఇరుపక్షాలతో మాట్లాడి కేసులను సామరస్యంగా పరిష్కరించుకునే విధంగా అధికారులు అవగాహన కల్పించాలని సీనియర్ సివిల్ న్యాయాధికారి నాగవెంకటలక్ష్మి అన్నారు. సెప్టెంబరు 13న జరిగే జాతీయ లోక్‌అదాలత్‌లో కోర్టు లో పెండింగ్‌లో ఉన్న అన్ని సివిల్ కేసులు, రాజీపడదగ్గ క్రిమినల్, ఇతర కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయాధికారి శ్రీసీత, అడిషనల్ జూనియర్ సివిల్ న్యాయాధికారి అఖిల, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వై.శ్రీనివాసరావు, ఏపీపీ వడ్డవల్లి వీరనారాయణ, ఏజీపీ రమేష్‌బాబు, అద్దంకి, సంతమాగులూరు,మార్టూరు సీఐలు సుబ్బరాజు, వెంకటరావు, శేషగిరి, ఎస్సైలు,ఎక్సైజ్ అధికారులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

పూరి ఎక్స్‌ప్రెస్‌లో గంజాయి స్వాధీనం

- పోలీసుల అదుపులో ముగ్గురు అనుమానితులు

ఒంగోలు క్రైం, ఆగస్టు23(ఆంధ్రజ్యోతి): ఒంగోలులోని రైల్వే స్టేషన్‌లో శుక్రవారం ఈగల్ టీం పూరి ఎక్స్‌ప్రెస్‌ను విస్తృతంగా తనిఖీలు నిర్వహించింది. ఈ సందర్భంగా నాలుగు కిలోలు గం జాయి స్వాధీనం చేసుకొని ముగ్గురు అనుమానితులను అదుపులోకి తీసుకుంది. ఈగల్ టీమ్, రైల్వే పోలీసులు సంయుక్తంగా స్థానిక రైల్వేస్టేషన్‌లో పలు రైళ్లలో తనిఖీలు నిర్వహించారు. పూరి ఎక్స్‌ప్రెస్‌లో అనుమానాస్పదంగా ఉన్న బ్యాగ్‌ను పరిశీలించగా నాలుగు కిలోలు గంజాయి ఉన్నట్లు గుర్తించారు. గంజాయి ఎక్కడ నుంచి తరలిస్తున్నారనే విషయంపై ముగ్గురు అనుమానితులను రైల్వే పోలీసులు విచారిస్తున్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు చెంచయ్య, శ్రీకాంత్ పాల్గొన్నారు.

అర్హులైన దివ్యాంగుల పింఛన్లను పునరుద్ధరించాలి

ఒంగోలు నగరం, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్ర భుత్వం, ప్రస్తుత కూటమి ప్రభుత్వం రద్దు చేసిన దివ్యాంగుల్లో అర్హులైన వారి పింఛన్లను వెంటనే పునరుద్ధరించాలని జాతీయ విభిన్నప్రతిభావంతుల హక్కుల సాధన ట్రస్టు ఛైర్‌పర్సన్ ఎం. సులోచనరాణి డిమాండ్ చేశారు. శనివారం ఒంగోలులోని ట్ర స్టు కార్యాలయం వద్ద జరిగిన దివ్యాంగుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వం కరెంటు బిల్లు ఎక్కువగా వచ్చిందని, ఔట్ సోర్సింగ్ ఉద్యోగిని శాశ్వత ఉద్యోగిగా చూపించి.. ఇలా అనేక కుంటి సాకులతో 95వేల మంది దివ్యాంగుల పింఛన్లను రద్దు చేసిందని ఆరోపించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం వెరిఫికేషన్ పేరుతో రద్దు చేయబోతుందన్నారు. ప్ర భుత్వం అర్హులకు అన్యాయం జరగకుండా చూడాలని కోరారు. నేడు బోగస్ అంటూ రద్దు చేస్తున్న పింఛన్లు మంజూరు కావ టానికి సర్టిఫికెట్లు ఇచ్చిన వైద్యులపై కూడా చర్యలు తీసుకో వాలని ఆమె డిమాండ్ చేశారు. సమావేశంలో మదర్‌తెరిసా దివ్యాంగుల సేవా సమితి అధ్యక్షుడు సయ్యద్ అమీర్, పును మర్తి రాజేష్, సలోమి, లక్ష్మయ్య, శేషయ్య, గుల్జార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు బాటలు

- ఎస్పీ దామోదర్

ఒంగోలు క్రైం, ఆగస్టు23 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఎస్పీ ఏఆర్.దామో దర్ పిలుపునిచ్చారు. శనివారం ఒంగోలులోని ఎస్పీ కార్యాలయంలో విద్యార్థుల భద్రత, క్రమశిక్షణపై కళాశాల యజమానులు, తల్లిదం డ్రులు, వార్డెన్‌లకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కళాశాలల్లో యాజమాన్యం కేవలం విద్యాబోధన మాత్రమే కా కుండా విద్యార్థుల నడవడిక పట్ల కూడా తనగిన జాగ్రత్తలు తీసుకోవాల న్నారు. అంతేగాకుండా కాలేజీల్లో ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్ వంటి నేరాలను అ రికట్టేందుకు యజమాన్యం చర్యలు తీసుకోవాలని చెప్పారు. కళాశాలలో మహిళల భద్రతకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయాలని, వసతిగృహాల్లో ఉన్న విద్యార్థుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మాదక ద్రవ్యాల జోలికి వెళ్ళకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డీఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, సీఐలు రాఘవేంద్ర, దేవప్రభాకర్, విజయకృష్ణ, ఎన్.శ్రీకాంత్‌బాబు, హజరత్తయ్య తదితరులు పాల్గొన్నారు.





ఇసుకదర్శి వాగు, మార్టూరు వాగు, దేగరమూడి వాగు

పచ్చని మైదానాలు కాదు... జమ్ముతో నిండిన వాగులు

మార్టూరు, ఆగస్టు23 (ఆంధ్రజ్యోతి): పై ఫొటోలలో కనిపిస్తున్నవి పచ్చని మైదానాలు అనుకుంటూ మీరు పొరబడినట్లే నీటితో, గల గల పారే వాగులు. ఈ వాగులలో నీటిపైన తూటు ఆకు, జమ్ము పేరుకుపోవడంతో పైన పచ్చగా కనిపిస్తూ, క్రింద నీళ్ల ఉన్నట్లు కూడా మనకు కనిపించడం లేదు. మార్టూరు మండలపరిధిలో ఎగువనుండి పారుతూ వస్తున్న ఇసుకదర్శి వాగు జొన్నతాళి, రాజుగారిపాలెం గ్రామాలను కలుపుతూ మార్టూరు చేరి, అక్కడనుండి, దేగరమూడి నుంచి యద్దనపూడి మండలం మీదగా, పర్చూరు మండలానికి చేరుతోంది. ఆ వాగులో చిల్లచెట్లు, తూటుకాడ, జమ్మును తొలగించేందుకు అప్పటి పాలకులు. ఒక్క రూపాయి కూడా నిధులు మంజూరు చేయలేదు. ఈ కారణంగా ఈ వాగులలో తూటు ఆకు, జమ్ము పేరుకొనిపోయాయి.తద్వారా నీళ్ల సక్రమంగా, వేగంగా ప్రవహించడం లేదు. దూరం నుండి చూస్తే అవి వాగులే అంటే నమ్మే పరిస్థితి లేదు. వాగుల్లో పూడిక తీయిస్తే నీరు సక్రమంగా పారుతుందని రైతులు పేర్కొంటున్నారు.

సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలి

బల్లికురవ, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా మందస్తు జాగ్రత్తలు పాటించాలని ఆయుష్ శాఖ పూనూరు వైద్యశాల వైద్యురాలు అంజమ్మ పేర్కొన్నారు. శనివారం బల్లికురవ మండలం గుంటుపల్లి గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో హోమియో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం 250 మంది విద్యార్థులకు డెంగ్యూ రాకుండా మందుస్తుగా మందులను అందించారు. కార్యక్రమం అనంతవరం వైద్యశాల వైద్యురాలు సౌమ్య, మార్టూరు, అంబడిపూడి వైద్యశాలల ఫార్మాసిస్టులు తనుజా, శేషసాయి సిబ్బంది పాల్గొన్నారు.



పంగులూరులో ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు

పంగులూరు : ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని తహసీల్దార్ పి.సింగారావు, ఎంపీడీవో కె.సుమంత్ అన్నారు. మండల కేంద్రమైన పంగులూరులో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక పంచాయితీ కార్యాలయం నుంచి ఎస్సీ కాలనీ వరకు ర్యాలీ నిర్వహించారు. మానవ హారం చేపట్టి పారిశుధ్యం, పరిసరాల పరిశుభ్రత, డెంగ్యూవ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించారు. కాలనీలోని ఆదర్శపాఠశాల విద్యార్థులకు చేతుల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతామని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సర్పంచ్ గుడిపూడి నాగేంద్రంరామారావు, ఎస్ఐవీ వినోద్‌బాబు, ఏపీఎం కోటేశ్వరరావు, ఏపీవో సంతోషం, హెచ్‌ఎం కంకణాలశ్రీనివాసరావు, కార్యదర్శి బి.రాంబాబు, సచివాలయ, వెలుగు సిబ్బంది, ఆశావర్కర్లు, పారిశుధ్యసిబ్బంది పాల్గొన్నారు.

ఇంకొల్లు : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో ఆరోగ్యంగా ఉండవచ్చని ఇంకొల్లు ఎస్సై సురేష్ అన్నారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పోలీసుస్టేషన్ పరిసరాలలోని చెత్త,చెదారాన్ని సురేష్ శుభ్రం చేశారు. ప్రతిఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అప్పుడు ఆరోగ్యవంతంగా ఉండవచ్చునన్నారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

అద్దంకిటౌన్ : వర్షాకాలం వస్తున్నందున పరి అది మన అందరి బాధ్యత అని ఏఎంసీ కార్యదర్శి కె. సూర్యప్రకాష్‌రెడ్డి అన్నారు. శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణంలో సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం యార్డు ఆవరణంలో మొక్కలు నాటారు. సిబ్బందితే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు మందా నాగేశ్వరరావు, ఏఎంసీ సిబ్బంది, ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.




మాట్లాడుతున్న వైద్యురాలు అంజమ్మ, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఏఎంసీ కార్యదర్శి సూర్యప్రకాష్‌రెడ్డి

మరో స్వాతంత్ర్య పోరాటానికి సిద్ధం కావాలి

- సీపీఐ రాష్ట్ర మహాసభలో నేతల పిలుపు

ఒంగోలుక్రైం, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్రప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు మరో స్వాతంత్ర్య పోరాటానికి సిద్ధం కావాలి. డబుల్ ఇంజన్ సర్కార్‌పై డబుల్ పోరాటాలు తప్పవు. రాష్ట్రంలో ఉన్న పేదలు ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు కట్టించే వరకు అన్ని గ్రామాల నుంచి ఉద్యమాలు చేపట్టాలి. అందుకు ఎర్ర జెండా ముందు ఉండాలి. అదేవిధంగా వామపక్షపార్టీల పునరేకీకరణ జరిగి ఏకతాటిపైకి వచ్చి సమష్టిగా పోరుబాట పట్టాలి' అని సీపీఐ నేతలు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక కొత్త కూరగాయల మార్కెట్ ఆవరణలో సీపీఐ 28వ రాష్ట్ర మహాసభలలో భాగంగా బహిరంగ సభ జరిగింది. ముందుగా నెల్లూరు బస్టాండ్ నుంచి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీ ప్రజానాట్యమండలి కళకారుల డప్పుల దరువు, వివిధ రకాల విన్యాసాలు, కళాకారులు ఆలపించిన విప్లవ గేయాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. అనంతరం జరిగిన సభలో తొలుత సీపీఐ జాతీయ నాయకులు సురవరం సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీపీఐ జాతీయ కార్యదర్శి కే .నారాయణ మాట్లాడుతూ నక్సలైట్లను హత్య చేసినంత మాత్రాన నక్సలిజంను అంతం చేయలేరన్నారు. రాజ్యాంగబద్ధ వ్యవస్థలు తన నియంత పాలనకు అడ్డు వస్తున్నాయని, వాటిని నిర్వీరం చేసే పనిలో పాలకులు ఉన్నారని చెప్పారు. గవర్నర్లు కేంద్రానికి దళారులుగా మారుతున్నారని ధ్వజమెత్తారు. కేంద్రంలో దుర్మార్గపు పాలన సాగిస్తున్న మోదీకి చంద్రబాబునాయుడు, నితీష్ కుమార్‌లు రెండు కాళ్లుగా నిలబడటం సిగ్గుచేటన్నారు. చంద్రబాబు స్వలాభం కోసం 100 ఎకరాలు భూమి అవసరం ఉంటే 1,000 ఎకరాలు కావాలని ఉబలాటపడుతున్నారని ఎద్దేవా చేశారు. పూటకో వేషం రోజుకో మాట మారుస్తున్న పవన్ కళ్యాణ్ సనాతన ధర్మాన్ని నెత్తికి ఎత్తుకొని తిరుగుతున్నాడని చెప్పారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ మాట్లాడుతూ పేదల కోసం వందేళ్ల త్యాగాలు చేసిన పార్టీ సీపీఐ అని తెలిపారు. ఆర్ఎస్ఎస్‌కు ఏనాడు స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న చరిత్ర లేదన్నారు. దొంగ ఓట్లతో బీజేపీ రాజ్యమేలుతుందని వివరించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని చెప్పారు. అలాంటి పరిశ్రమను ప్రైవేటు పరం చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని చెప్పారు. పేదలకు ఇళ్లస్థలాలు మంజూరు చేసి ఇళ్ల నిర్మించే వరకు డబుల్ ఇంజన్ స్పీడ్‌తో పోరాటం చేయాలని, అందుకు ప్రజలు సమాయత్తం కావాలన్నారు.

అనంతరం సినీహీరో, సీపీఐ నేత మాదాల రవి ప్రసంగించారు. అఖిల భారత కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య, సీపీఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు అక్కినేని వనజ, రాష్ట్ర సహాయ కార్యదర్శులు ముప్పాళ్ల నాగేశ్వరావు, జేవీవి.సత్య నారాయణమూర్తి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, పి.హరినాథరెడ్డి, జి.ఓబులేసు, పి.రామచంద్రయ్య, జగదీష్, కేవివి.ప్రసాద్, జంగాల అజయ్‌కుమార్, డేగా ప్రభాకర్, మాజీ ఎమ్మెల్సీ పీజే.చంద్రశేఖర్, ఈశ్వరయ్య, పాల్గొన్నారు.

వైద్యాధికారుల పీజీ కోటాను కొనసాగించాలి

- ఏపీ పీహెచ్‌సీ డాక్టర్స్ అసోసియేషన్

ఒంగోలు కలెక్టరేట్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న ఇన్‌సర్వీసు డాక్టర్ పీజీకోటాను 20శాతం కొనసాగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అసోసియేషన్ నాయకులు కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రైమరీ హెల్త్ సెంటర్స్ డాక్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కాటమాల రాహుల్ ఆధ్వర్యంలో శనివారం ఒంగోలులో డీఎంహెచ్‌వో డాక్టర్ టి.వెంకటేశ్వర్లును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో పనిచేస్తున్న ఇన్‌సర్వీస్ డాక్టర్ పీజీ కోటాను 20శాతం నుంచి 15శాతానికి తగ్గించడం బాధాకరమన్నారు. కేవలం ఏడు శాఖల్లో సర్వీసు కోటా కాకుండా గతంలో మాదిరిగా అన్ని శాఖల్లో సర్వీసు కోటా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అసోసియేషన్ ప్రధానకార్యదర్శి డాక్టర్ ఖాదర్‌మస్తాన్‌బీ మాట్లాడుతూ సర్వీస్‌కోటా తగ్గించే విషయంలో ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం తగదన్నారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ సుందర్‌ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఇన్‌సర్వీసు వైద్యాధికారుల కోటాను అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు నబీవలి, డాక్టర్ కుమారస్వామి పాల్గొన్నారు.



డీఎంహెచ్‌వోకు వినతిపత్రాన్ని అందజేస్తున్న వైద్యులు

అగ్రిగోల్డ్ బాధితులకు ప్రభుత్వం న్యాయం చేయాలి

- రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నాగేశ్వరరావు



సమావేశంలో మాట్లాడుతున్న నాగేశ్వరరావు

ఒంగోలు కలెక్టరేట్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): అగ్రిగోల్డ్ బాధితులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ముప్పాళ్ళ నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఒంగోలులోని అంబేడ్కర్‌భవన్‌లో శనివారం అగ్రిగోల్డ్ బాధితుల రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన నాగేశ్వరరావు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం తమ మ్యానిఫెస్టోలో అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు మాటలు నమ్మి రాష్ట్రంలోని అగ్రిగోల్డ్ బాధితులు కూటమికి ఓట్లువేసి గెలిపించారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం ఏడాది దాటినా ఇంత వరకు బాధితుల గోడు పట్టించుకోలేదని ఆరోపించారు. అగ్రిగోల్డ్ కంపెనీ పనిచేస్తున్న సమయంలో రియల్‌ఎస్టేట్ ప్లాట్‌లను, ఫామ్ ప్లాట్లను కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్న బాధితుల భూములను ప్రభుత్వం వెంటనే అటాచ్‌మెంట్ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేసిన బాధితుల సమస్యలను పరిష్కరించాలన్నారు. అగ్రిగోల్డ్ అస్తులను ఆర్డర్ సంస్థ ద్వారా విలువలు లెక్కించానపి. సంస్థ భూములను వేలం ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఆయా సమస్యలను పరిష్కరించని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వీవీ.నాయుడు, ప్రధానకార్యదర్శి వి.తిరుపతిరావు, జిల్లా గౌరవాధ్యక్షుడు వి.హనుమారెడ్డి, డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కరవది సుబ్బారావు, అగ్రిగోల్డ్ బాధితులు మాణిక్యాలరావు, శేషుకుమార్‌రెడ్డి, రాంబాబు, నాగలక్ష్మి, నాయక్, సుబ్బారావు, రామదాసు, ఖాదర్, శంకరయ్య, భద్రం, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

యువకులు బరితెగించారు..!

- మాటామాటా పెరిగి కత్తులతో దాడికి యత్నం
- పారిపోయి ఇంటికి చేరిన బాధిత యువకుడు
- చీరాల మండలం కావూరివారిపాలెంలో ఘటన

కావూరివారిపాలెం(చీరాల), ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : ఇరువురు యువకులతో మరొక యువకుడికి మాటామాటా పెరిగిన వ్యవహారం కత్తులతో దాడిచేసే దాకా వచ్చింది. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి విచారించారు. వివరాల్లోకి వెళితే బాపట్ల మండలం బేతపూడి గ్రామానికి చెందిన ఒక కుటుంబం కొంతకాలంగా కావూరివారిపాలెంలో నివాసం ఉంటోంది. ఈక్రమంలో వారి కుమారుడుకు స్వావర్ణపురానికి చెందిన మరో ఇద్దరు యువకులతో కొంతకాలంగా పరిచయం ఉంది. అయితే ఇటీవల పిచ్చాపాటిగా మాట్లాడుకునే క్రమంలో విభేధం చెలరేగింది. ఈక్రమంలో శనివారం రాత్రి సమయంలో వెదుళ్లపల్లికి వచ్చిన సదరు యువకుడిని అడ్డగించేందుకు వారు ప్రయత్నింగా యువకుడు కావూరివారి పాలెం పరారయ్యాడు. ఈక్రమంలో అతనిపై దాడిచేసేందుకు ఇరువురు యువకులు కూడా వెంబడించారు. అయితే గ్రహించిన స్థానికులు వారిని పట్టుకుని ఆరా తీయగా వారి వద్ద కత్తులు ఉన్నట్లు గుర్తించారు. వెంటనే రూరల్ సీఐ శేషగిరిరావుకు సమాచారం అందించడంతో సీఐ ఘటనా స్థలానికి చేరుకుని వారిని అదుసులోకి తీసుకుని విచారిస్తున్నారు. శనివారం రాత్రి ఈ ఘటనలో గ్రామంలో పెద్ద ఎత్తున చర్చనీయాంశంగా మారింది.

ఇచ్చేదే కొసరు.. ఆపై కోతలా?

(5వ పేజీ తరువాయి)

నిర్ణయాలు తీసుకోవడం విచిత్రం. ఎఫ్ఆర్ఎస్ యాప్‌లో ఐదు నిమిషాలు ఆలస్యంగా హాజరు వేసినా ఆ రోజు ఆబ్‌సెంట్‌గా చూపిస్తున్నదని పలువురు వాపోతున్నారు. పల్నాడు, బాపట్ల, గుంటూరు జిల్లాల్లో ఎక్కువగా జూనియర్ కళాశాలలు గ్రామీణ ప్రాంతాల్లోనే ఉన్నాయి. ఆయా కళాశాలలకు ఎక్కువమంది లెక్చరర్లు సుమారు 80 కిలోమీటర్ల ప్రయాణించి విధులకు హాజరౌతున్నారు. ఈ పరిస్థితుల్లో ఎఫ్ఆర్ఎస్ వల్ల వచ్చే జీతంలో కోతలు ఎక్కువగా ఉంటాయి. సెల్‌సిగ్నల్ లేకపోయినా.. యాప్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తినా ఉద్యోగికే నష్టం జరుగుతుంది. ఇస్తుందే తక్కువ జీతం.. అందులో కోతలు అంటే ఎలా అని పలువురు లెక్చరర్లు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం గుంటూరు జిల్లాలో పనిచేస్తున్న 230 మంది కాంట్రాక్టు లెక్చరర్లలో ఎక్కువ మంది క్రమబద్ధీకరణకు అర్హత కలిగి ఉన్నారు. ప్రభుత్వం మారిన తర్వాత క్రమబద్ధీకరణ ప్రక్రియకు బ్రేక్‌తో 14 నెలలుగా అసంతృప్తితో ఉద్యోగం చేస్తున్నారు. క్రమబద్ధీకరణ విషయాన్ని పట్టించుకోకుండా అధికారులు ఎఫ్ఆర్ఎస్‌కు జీతాలు లింకు పెట్టేందుకు ప్రయత్నం చేయడంపై అసంతృప్తి, ఆందోళన వెల్లువెత్తుతోంది.

నేడు టీడీపీ ఒంగోలు పార్లమెంట్ కమిటీ సర్వసభ్య సమావేశం

ఒంగోలు కలెక్టరేట్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): ఒంగోలు పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశం ఆదివారం ఉదయం పదిన్నర గంటలకు స్థానిక గుంటూరు రోడ్డులోని పీఏజీ కళ్యాణ మండపంలో జరుగుతుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నూకసాని బాలాజీ శనివారం ఒక ప్రకటనలో తెలి పారు. నియోజవర్గ కమిటీ పరిశీలకులు గుమ్మడి సంధ్యారాణి, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కనపర్తి శ్రీనివాస్ హాజరవుతారన్నారు. ఈ సమావేశంలో ఎం పీలు, శాసనసభ్యులు, నియోజకవర్గ ఇన్‌చార్జీలు, నియోజకవర్గపరిశీలకులు, రా ష్ట్ర, జిల్లా నామినెట్ చైర్మన్లతో పాటు ముఖ్యనాయకులందరూ పాల్గొని విజ యవంతం చేయాలని ఆయన కోరారు.

డీఎస్సీలో శ్రీవికాస్ విద్యార్థుల ప్రతిభ



అంజనిని అభినందిస్తున్న నిర్వాహకులు

ఒంగోలు విద్య, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): మెగా డీఎస్సీ ఫలితాల్లో ఒంగోలులోని శ్రీవికాస్ కోచింగ్ సెంటర్‌లో శిక్షణ పొందిన విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. స్కూలు అసిస్టెంట్ గణితంలో తిమ్మసముద్రం గ్రామానికి చెందిన జి.అంజని 93.013మార్కులతో మొదటి ర్యాంకుతో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచారు. ఎస్‌జీటీ విభాగంలో కరవదికి చెందిన ఐ.మౌనిక 89.8 మార్కులతో 11వ ర్యాంకు, ఎస్‌ఏ బయాలాజికల్‌లో పొదిలికి చెందిన స్వాతిక 83.67 మా ర్కులతో 5వ ర్యాంకు, గణితం విభాగంలో ధైవాలరావూరుకు చెందిన అరుణ ప్రసాద్ 83.77 మార్కులతో పదో ర్యాంకు సాధించారు. మరికొందరు కూడా డీఎస్సీలో మంచిమార్కులు సాధించి ఉత్తమ ర్యాంకులు సాధించారు. ఈ సం దర్భంగా విద్యార్థులను స్థానిక కోచింగ్ సెంటర్‌లో శనివారం కరస్పాండెంట్ కెమోహన్‌రావు, డైరెక్టర్ వీరయ్య ప్రత్యేకంగా అభినందించారు.

'ఒంగోలు తాలూకా సర్వస్వం' పుస్తకావిష్కరణ

ఒంగోలు కలెక్టరేట్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): ప్రకాశం పంతులు సహచరుడు, స్వాతంత్ర్య సమరయోధులు గుండ్లాపల్లి ఆదినారాయణపంతులు షష్టి పూర్తి మహోత్సవ సంచిక నుంచి యధాతథంగా స్వీకరించిన ఒంగోలు తాలూకా సరస్వం అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఒంగోలులోని పీవీఆర్ స్కూలులో జరుగుతున్న పుస్తక మహోత్సంలో మాదాలరంగారావు కళావేదికలో ఈ పుస్త కాన్ని విడుదల చేశారు. రచయిత రామచంద్రుని వెంకటప్ప ఈ పుస్తకంలో ఒంగోలుకు సంబంధించిన అన్ని విషయలను, వ్యక్తులపై సమగ్రంగా వివరిం చారు. కార్యక్రమంలో రిటైర్డ్ జడ్జి గుండ్లాపల్లి కృష్ణయ్య, పోన్నూరి వెంకట శ్రీనివాసులు, ధేనువుకొండ సుబ్బయ్య, ప్రముఖ న్యాయవాది పంగులూరి గో విందయ్య, ఉప్పలపాటి వెంకటరత్నం, వీవీ.నరసింహారెడ్డి, సంపత్‌కుమార్, రి టైర్డ్ రిజిస్ట్రార్ జి.మురళీకృష్ణ, భైరపునేని సూర్యనారాయణ పాల్గొన్నారు.

128 మందికి వైద్య సేవలు

మద్దిపాడు, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): ఏడుగుండ్లపాడులో శనివారం కిమ్స్ ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత మెడికల్ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 128 మంది రోగులను పరీక్షించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ డాక్టర్ శ్రావణకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

బాలల హక్కులపై అవగాహన

నాగులుప్పలపాడు, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): అమ్మనబ్రోలులోని గురుకుల బాలికల పాఠశాలలోని విద్యార్థినులకు బాలల హక్కులపై జిల్లా బాలల సం రక్షణ అధికారి పి.దినేష్‌కుమార్ శనివారం అవగాహన కల్పించారు. కార్య క్రమంలో ప్రిన్సిపాల్ మాధవి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఉషారాణి, కుమారి, అనిత, దేవకుమారి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తాం : చైర్మన్

సింగరాయకొండ, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ సమస్యలను వెంట నే పరిష్కరిస్తామని వినియోగదారుల అదాలత్ చైర్మన్ విక్టర్ ఇమ్మానుయేల్ తెలిపారు. శనివారం మూలగుంటపాడు కాకతీయ కల్యాణ మండపంలో నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సులో ఆయన పా ల్గొని మాట్లాడారు. గ్రామాల్లో లోవోల్టేజీ సమస్యను పరిష్కరించాలని, అవసర మైన చోట కొత్త స్తంభాలను ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు సూ చించారు.

అవీ..ఇవీ..

మనస్తాపంతో వ్యక్తి బలవన్మరణం



వెంకటేశ్వర్లు (ఫైల్)

ఐక్యనగర్(చీరాల), ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : మనస్తాపంతో వ్యక్తి బలవన్మరణం చెందిన ఘటన శనివారం మున్సిపల్ పరిధిలోని ఐక్యనగర్‌లో చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం కాలనీకు చెందిన దుడ్డు వెంకటేశ్వర్లు(35) ఎంఎస్సీ పూర్తి చేసి ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్నాడు. అయితే తండ్రి వ్యవసాయ పనులతో కూలీ నాలీ చేసి చదివించినా, ఉద్యోగం సాధించకపోవడంతో మనస్తాపానికి గురైన అతను ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

బర్లీసాగు నియంత్రణకు కమిటీ ఏర్పాటు

పంగులూరు, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి):రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నల్ల, తెల్ల బర్లీ పొగాకు సాగు నిలవరించడానికి గ్రామస్థాయిలో కమిటీ ఏర్పాటు చేసినట్లల ఏవో డి.సుబ్బారెడ్డి తెలిపారు, గ్రామ రెవెన్యూ అధికారి చైర్మన్‌గా, వ్యవసాయ సహాయకులు కన్వీనర్‌గా, గ్రామ కార్యదర్శి, మహిళాపోలీస్ సభ్యులుగా గ్రామాలవారీగా కమిటీలు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. బర్లీ పొగాకు నారుమడులు పోసినా, పంట సాగుచేసినా, దున్నివేయనున్నట్లు కమిటీ ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. పొగాకుసాగు వలన కలిగే నష్టాలను తెలియచేయడంతో పాటు ప్రత్యామ్నాయ పంటలసాగు గురించి వివరించనున్నట్లు తెలిపారు.

పొగాకు నర్సరీలు సాగు చేయొద్దు

అద్దంకి, ఆగస్టు23(ఆంధ్రజ్యోతి):పొగాకు కంపెనీల మాటలు నమ్మి పొగాకు నర్సరీలు సాగు చేయవద్దని తహసీల్దార్ శ్రీచరణ్ అన్నారు. మండల టాస్క్‌ఫోర్స్ సమావేశం శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ ఎ్రప్రాయం మాట్లాడుతూ గత ఏడాది పొగాకు సాగు చేసిన రైతులు తీవ్ర నష్టాలు చవిచూడాల్సి వచ్చిందన్నారు. దీంతో ప్రభుత్వం మార్కెఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలు చేస్తోందన్నారు. ఇంకా రైతుల వద్ద పొగాకు నిల్వలు ఉన్నందున రైతులు ఎట్టిపరిస్థితులలో పొగాకు సాగు చేయవద్దన్నారు. జిల్లా, డివిజన్, మండల స్థాయిలలో వివిధ శాఖ అధికారులతో టాస్క్‌పోర్సు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ఏఎంసీ వైస్ చైర్మన్ ధర్మవరపు నాగేశ్వరరావు, ఏవో కొ్రపాటి వెంకటకృష్ణ, ఎస్సై నరసింహా పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో యూరియా



యూరియా నిల్వలను పరిశీలిస్తున్న ఏవో శ్రీనివాసరావు

బల్లికురవ, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): రైతులకు వ్యవసాయ పంటలకు సరిపడిన యూరియా అందుబాటులో ఉందని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఏవో శ్రీనివాసరావు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పోలీసు, రెవెన్యూ వ్యవసాయశాఖల తరఫున కమిటీగా ఏర్పాటయ్యి, యూరియా నిల్వలను పరిశీలిస్తున్నామన్నారు. శనివారం మన గ్రోమోర్ కేంద్రంలోని యూరియాను అధికార్ల బృందం పరిశీలించింది. రైతులు ఎవరు పంటల సాగుకు ముందే కొనుగోలు చేసి నిల్వలు చేసుకోవద్దు అన్నారు. అన్ని గ్రామాలలోని సహకార సంఘాలకు ఎరువులను అందజేస్తామన్నారు. అలానే రైతులు బర్లీ పొగాకును సాగు చేయవద్దన్నారు. ఎవరైన నల్ల బర్లీ పొగాకును సాగు చేసిన నారుమడులు పెట్టినా వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

రేపు ఎంఆర్‌పీఎస్ జెండా ఆవిష్కరణ

అద్దంకిటౌన్, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ సాధించిన సందర్భంగా అన్ని గ్రామాలల్లో ఎంఆర్‌పీఎస్ జెండాలు ఆవిష్కరించాలని ఎంఎస్‌పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తేళ్ల శ్రీనుమాదిగ పిలుపునిచ్చారు. ఈ నెల 25న అద్దంకిలోని అంబేడ్కర్ భవనం నుంచి ర్యాలీ, అనంతరం కట్టకిందపాలెంలో మధ్యాహ్నం రెండు గంటలకు ఎంఆర్‌పీఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

దాతల సాయాన్ని అందిపుచ్చుకోవాలి



సాయం అందజేస్తున్న సుబ్బారావు

అద్దంకిటౌన్, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): దాతలు అందించే సహాయ సహకారాలను అందిపుచ్చుకొని చదువులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఎంఈవో-2 కేవీ శ్రీనివాసరావు కోరారు. మండలంలోని తిమ్మాయపాలెం హైస్కూల్ ప్లస్‌లో అన్నంగి స్రవంతి ఇంటర్‌మీడియట్ పూర్తిచేసి ప్రస్తుతం ఒంగోలులోని నర్సింగ్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతోంది. శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో దేశీ యూత్ తరపున కుకట్ల నేహశ్రీ రూ.20వేల ఆర్థికసాయాన్ని అందించగా ఆమె తాతయ్య కూకట్ల సుబ్బారావు చేతుల మీదుగా స్రవంతికి అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని చదువుకు ఆర్థిక సాయం అందించిన కూకట్ల నేహశ్రీని, కూకట్ల ఫౌండేషన్ సేవలను అభినందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పెంట్యాల గంగాధరరావు, కూకట్ల శ్రీనివాస్, వినుకొండ సుధాకర్, ఈశ్వరయ్య, సీఆర్‌పీ రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డీఎస్సీలో మెరిసిన ఆశావహులు

AP DSC

మెరిట్ జాబితాలో పేరు ఉండడంపై హర్షం

పర్చూరు, అగస్టు 23(ఆంధ్రజ్యోతి) :ప్రభుత్వ ఉపాధ్యాయ కొలువు కోసం సుదీర్ఘ కాలం ఎదురు చూస్తున్న నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి వారి జీవితాల్లో వెలుగులు నింపింది. శనివారం విడుదల చేసిన మెరిట్ జాబితాలో మంచి ర్యాంకు సాధించడంతో వారి ఆనందానికి అంతులేకుండా పోయింది. ఉద్యోగం కోసం దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న కలనేటికి నెవవేరనుందని ఆనంద భాష్పాలు వ్యక్తం చేస్తున్నారు. వివాహమై భార్యా పిల్లలతో కుంటుబ భారం మోస్తూ ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగంపై ఉన్న మక్కువతో రాత్రనక పగలనక చేసిన కృషి ఎట్టకేలకు ఫలించిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఉపాధ్యాయ భర్తీని పట్టించుకోక పోవటంతో డీఎస్సీ కోసం ఎదురు చూసిన నిరుద్యోగులకు నిరాశే ఎదురైంది. గత ప్రభుత్వ ఐదేళ్లలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయక పోవటం, మరోవైపు వయస్సు పైబడడంతో నిరుద్యోగులు తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. కూటమి ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడంతో వారి కలసాకారమైంది. పలువురు డీఎస్సీ మెరిట్ జాబితాలో చోటు సంపాదించారు.

కుటుంబ సహకారంతోనే విజయం



పర్చూరు మండలం నూతలపాడుకు చెందిన వల్లభరెడ్డి మధుసూదన్‌రెడ్డి జిల్లా స్థాయిలో సోషల్ స్కూల్ అసిస్టెంట్ విభాగంలో 77.77 మార్కులతో 23వ ర్యాంకు సాధించి సత్తా చాటారు. దశాబ్ధకాలం నుంచి ఉపాధ్యాయ కొలువు కోసం ఎదురు చూస్తున్నారు. ఆ కలను ప్రజా కూటమి ప్రభుత్వం సాకారం చేసింది. తన విజయానికి కుటుంబ సహకారం మరువలేనిదని ఆయన చెప్పాడు.

వల్లభరెడ్డి మధుసూదన్‌రెడ్డి, నూతలపాడు

ప్రభుత్వ చొరవ మరువలేం



ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగం కోసం చేసిన కృషి ప్రజా కూటమి ప్రభుత్వ చొవరతో సాకారమైంది. పర్చూరు మండలం ఉప్పుటూరుకు చెందిన షేక్.అలీముద్దీన్ స్కూల్ అసిస్టెంట్ సోషల్ విభాగంలో 74.56 మార్కులు సాధించారు. ప్రభుత్వ ఉపాధ్యాయ నియామకంలో ఆశావాహులుగా ఉన్నారు. జిల్లా స్థాయిలో 51 ర్యాంకు, ఈడబ్ల్యూఎస్‌లో 3వ ర్యాంకు సాధించారు.

షేక్ అలీముద్దీన్, ఉప్పుటూరు

కల సాకారమైంది



ఎన్నో ఏళ్ళుగా ప్రభుత్వ ఉపాధ్యాయునిగా విజయం సాధించాలన్న కల సాకారం కావడం ఆనందంగా ఉంది. జిల్లా స్థాయిలో స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ విభాగంలో 72.97 మార్కులు సాధించాను. ప్రస్తుతం ఓ ప్రయివేట్ పాఠశాలలో ఉద్యోగం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాను. ప్రభుత్వ ఉపాధ్యాయనికిగా సేవలందిం చాలన్న కల సాకారం కానుంది.

పఠాన్ షాఫియా బేగం, పర్చూరు

పిల్లలతోపాటు తాను చదువుకుంటూ...



పర్చూరుకు చెందిన షేక్.హీనా 15 ఏళ్ల క్రితం వివాహమైంది. భర్త టైలరింగ్ చేస్తూ కుటుంబ పోషణ చేస్తున్నారు. గృహిణిగా ఉంటూ. భర్త షేక్.ఆలీమ్ ప్రోత్సాహంతో తన ఇద్దరు పిల్లలను చదివించుకుంటూ ముందుకు సాగుతోంది. ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీలో హిందీ విభాగంలో జిల్లా స్థాయిలో 3వ ర్యాంకు, మహిళా విభాగంలో మొదటి ర్యాంకు సాధించారు. డీఎస్సీ కోసం మెటీరియల్‌ను తెప్పించుకొని ఇంటివద్దనే ప్రిపేర్ అయినట్లు ఆమె తెలిపారు.

షేక్.హీనా. పర్చూరు

ఏళ్లుగా చేస్తున్న కృషి ఫలించింది



15 ఏళ్ల నుంచి ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగం కోసం చేసిన కృషి ఫలించింది. ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీలో సూల్ అసిస్టెంట్ విభాగంలో జిల్లాలో 14 ర్యాంకు సాదించటం ఆనందంగా ఉంది. ఆరేళ్లగా వీఆర్‌ఏగా విధులు నిర్వహిస్తున్నాను. నిరుద్యోగులకు ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చి ఆదుకుంది.

కొప్పుల విజయ్ కుమార్, పర్చూరు

ధైర్యసాహసాలకు చిరునామా ప్రకాశం పంతులు



చీరాలలో ప్రకాశం పంతులు విగ్రహానికి నివాళి అర్పిస్తున్న కమిషనర్

చీరాల, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : ధైర్యసాహసాలకు చిరునామా టంగుటూరి ప్రకాశం పంతులు అని మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు అన్నారు. శనివారం పట్టణంలో టంగుటూరి జయంతిని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ఉద్యమంలో తుపాకీకు ఎదురు నిలబడి ఆంధ్రకేసరిగా, ఉక్కుమనిషిగా గుర్తింపు పొందారన్నారు. ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా ఎనలేని సేవలందించారన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జనార్ధనరావు, కూటమి నాయకులు శరత్, బాస్కర్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.



చినగంజాంలో నివాళి అర్పిస్తున్న తహసీల్దార్ ప్రభాకరరావు

చినగంజాం : స్వాంతంత్ర సమరయోధులు, ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 153వ జయంతిని మండలంలో శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు చేశారు. ప్రకాశం పంతులు చిత్రపటానికి తహసీల్దార్, సిబ్బంది పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన చూపిన ధైర్యసాహసాలు, రాష్ట్ర అభివృద్ధికి చేసిన సేవలను పలువురు కొనియాడారు.. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సుజాత, ఇన్‌చార్జ్ ఆర్ఐ బండారు దానియేలు, గ్రామ రెవెన్యూ అధికారులు కే.నాగేశ్వరరావు, ఆమంచి సత్యనారాయణ, పులుగు నాగరాజురెడ్డి, పద్మావతి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంకొల్లు : స్వాతంత్ర సమరయోధుడు టంగుటూరి ప్రకాశం పంతులు ఆశయాలను కొనసాగించాలని, తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. ఇంకొల్లులో శనివారం ప్రకాశం పంతులు జయంతిని ఘనంగా నిర్వహిచారు. నాగులచెరువు వద్ద ఉన్న ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు. ఆనంతరం ఆయన చేసిన సేవల గురించి మాట్లాడారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీవో కిరణ్, ఏపీఎం అనూరాధ, పంచాయితీ కార్యదర్శి అడ్డగడ్డ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అద్దంకిటౌన్ : టంగుటూరి ప్రకాశం పంతులు దేశభక్తి, ధైర్యసాహసాలు, త్యాగనిరితి అందరికీ ఆదర్శమని విశ్రాంత న్యాయమూర్తి, విద్యుత్‌శాఖ అంబుడ్స్‌మెన్ గుండ్లాపల్లి వెంకటకృష్ణయ్య అన్నారు. శనివారం ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 154వ జయంతిని ప్రకాశం మిత్ర మండలి ఆధ్వర్యంలో స్థానిక బంగ్లారోడ్డులోని ప్రకాశం పంతులు విగ్రహం వద్ద నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు. ప్రకాశం పంతులు స్థితప్రజ్ఞతను, పరిపాలనా దక్షతను ధైర్యసాహసాలు, త్యాగనిరితిని గురించి వెంకటకృష్ణయ్య మాట్లాడారు. కార్యక్రమంలో మిత్రమండలి అధ్యక్షుడు ఇలపావులూరి శేషతల్పసాయి, గాడేపల్లి దివాకర్‌దత్తు, పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, దేవపాలన, శ్రీనివాసరావు, వీరయ్య, త్రిమూర్తులు, మస్తాన్, రమేష్‌బాబు, మురళీసుధాకరరావు, రఫీ తదితరులు పాల్గొన్నారు.

● కేఆర్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి కార్యక్రమం నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా , న్యాయవేత్తగా ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా ప్రకాశం పంతులు చేసిన సేవలు మరువలేనివని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. మోహనరావు అన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రకాశం పంతులు విగ్రహానికి నివాళి అర్పిస్తున్న విశ్రాంత న్యాయమూర్తి వెంకటకృష్ణయ్య

ప్రసన్నాంజనేయస్వామికి దశ సహస్ర కదళీఫలార్చన



విశేష అలంకరణలో స్వామివారు

అద్దంకి, ఆగస్టు23(ఆంధ్రజ్యోతి): శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామికి అమవాస్య సందర్భంగా శనివారం 10 వేల అరటిపండ్లతో పూజ నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. శనివారం నిత్య పూజల అనంతరం పూజారులు స్వామి వారికి 10 వేల అరటిపండ్లతో పూజలు నిర్వహించారు. అనంతరం అరటిపండ్లతో స్వామి వారికి అలంకరించారు. శనివారం కావడంతో పాటు అరటిపండ్ల పూజ నిర్వహించడంతో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆకుపూజలు, వాహనపూజలు, ఇతర పూజలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులు కుటుంబసభ్యులతో వచ్చి పొంగళ్లు పెట్టుకొని స్వామి వారి మొక్కులు తీర్చుకున్నారు. ఈవో, అసిస్టెంట్ కమిషనర్ తిమ్మానాయుడు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

నేడు విద్యార్థులకు బహుమతి ప్రదానోత్సవం

అద్దంకిటౌన్, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): ప్రకాశం మిత్రమండలి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక శ్రీ వాసవి కళ్యాణ మండపంలో ఉదయం 9 గంటలకు గత విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో 550 మార్కులు ఆ పైన మార్కులు సాధించిన ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు బహుమతుల ప్రదానోత్సవం నిర్వహించనున్నట్లు మిత్రమండలి అధ్యక్ష, కార్యదర్శులు ఇలపావులూరి శేషతల్పసాయి, గాడేపల్లి దివాకర్‌దత్తులు తెలిపారు. ఈ కార్యక్రమానికి టంగుటూరి ప్రకాశం పంతులు ముని మనుమనుమరాలు కేవీఎల్ సుభాషిణి హజరై విద్యార్థులకు బహుతులు అందజేస్తారని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, మిత్రమండలి సభ్యులు అందరు హజరై కార్యక్రమాని జయప్రదం చేయాలని కోరారు.

కంటి విషయంలో తగిన జాగ్రత్తలు పాటించాలి

● నేత్రవైద్య నిపుణులు డాక్టర్ కిరణ్మయి

పంగులూరు, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి):కంటి సంరక్షణలో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటించాలని విజయవాడకు చెందిన శ్రీనయన కంటివైద్యశాల నేత్ర వైద్యనిపుణులు డాక్టర్ కిరణ్మయి అన్నారు. మండలంలోని బూదవాడ గ్రామంలో శనివారం ఉచితకంటి వైద్యశిబిరం నిర్వహించారు. బూదవాడ పరిసర గ్రామాలకు చెందిన 150 మందికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు ఉచితంగా అందచేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి, సుబ్బారెడ్డి, స్థానిక నేతలు, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేత

చీరాల, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : దాతల సహకారంతో విద్యార్థులకు అందించే విద్యాభ్యాస వస్తువులతో ముందుకు సాగాలని ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు, మున్సిపల్ చైర్మన్ సాంబశివరావు అన్నారు. శనివారం స్థానిక వైఏ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో మానవతా స్వచ్ఛంద సంస్థ సహకారంతో 120 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పరీక్ష అట్టలు, జామెంట్రీబాక్సులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా.మురళీ, నాగవీరభద్రాచారి, రామకృష్ణ, బ్రహ్మారెడ్డి, వినయ్‌రాజ్ కుమార్, యలమందరెడ్డి, సుందరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు

● ఉపాధి సిబ్బందికి ఎంపీడీవో హెచ్చరిక

బల్లికురవ, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): ఉపాధిహామీ పథకంలో పనిచేసే సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవని ఇన్‌చార్జ్ ఎంపీడీవో పాండురంగస్వామి హెచ్చరించారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అన్ని గ్రామాల ఉపాధి సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పెండింగ్ పనుల వివరాలను సమీక్ష సందర్భంగా చర్చించారు. ఎవరైన గ్రామాలలో బోగస్ మస్టర్లు వేస్తే సహించేది లేదన్నారు. ఈ సమీక్షలో ఇన్‌చార్జ్ ఏపీవో రమాదేవి పాల్గొన్నారు

ఎయిడ్స్ నియంత్రణ ప్రతిఒక్కరి బాధ్యత



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీఐ సుబ్బరాజు

అద్దంకి, ఆగస్టు23 (ఆంధ్రజ్యోతి): ఎయిడ్స్‌ను పూర్తిస్థాయిలో నియంత్రించడం ప్రతిఒక్కరి బాధ్యత అని అద్దంకి పట్టణ సీఐ సుబ్బరాజు అన్నారు. ఎయిడ్స్ పై ప్రజలలో అవగాహన పెంచేందుకు హెల్ప్ స్వచ్ఛంధ సంస్థ, ఆంధ్ర ప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సమీకృత వ్యూహం ఆధ్వర్యంలో శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. అక్టోబరు 12వ తేదీ వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బీవీ సాగర్ అన్నారు. కార్యక్రమంలో ఒంగోలు వన్‌టౌన్ సీఐ నాగరాజు, పీఎస్సై వెంకటేశ్వరరెడ్డి, దుర్గాభవాని, లక్ష్మీతేజశ్విని, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

యూరియాపై ఆందోళన వద్దు

చినగంజాం, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి) : రైతులు యూరియా గురించి అందోళన చెందనవసరం లేదని తహసీల్దార్ జే.ప్రభాకరరావు, ఏవో ఆర్.చంద్రశేఖర్‌లు అన్నారు. ఎరువుల కొరత నియంత్రణ, పొగాకు సాగు నిషేధంపై వారు శనివారం విలేకర్లతో మాట్లాడారు. ప్రైవేట్ డీలర్లతో పాటు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలలో కూడా రైతులకు అవసరమైన యూరియా అందజేయనున్నట్లు తెలిపారు. రెవెన్యూ, పోలీసు, వ్యవసాయ అధికారులతో కలిసి టాస్క్ ఫోర్స్ టీంగా ఏర్పడి మండలంలోని ఎరువుల దుకాణాలు, ఫ్యాక్టరీలలో తనిఖీలు నిర్వహించి ఎక్కువ మోతాదులో యూరియా ఉంటే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కడవకుదురు గ్రామంలోని మాధవ ఫర్టిలేజర్స్ దుకాణాన్ని వారు తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఏఎస్.ఐ విజయభాస్కరరావులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

● ఎస్సై వినోద్‌బాబు



అవగాహన కల్పిస్తున్న ఎస్సై వినోద్‌బాబు

పంగులూరు, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): మాదకద్రవ్యాల వినియోగానికి విద్యార్థులు, యువత దూరంగా ఉండాలని ఎస్ఐ.వినోద్ బాబు కోరారు. మండలంలోని ముప్పవరం పీఎస్ఎన్‌సీసీ ఎయిడెడ్ ఉన్నతపాఠశాల విద్యార్థులకు శనివారం మాదకద్రవ్యాల వలన కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మత్తుపదార్థాల వినియోగంతో విద్యార్థుల జీవితాలు పాడుచేసుకోవద్దని సూచించారు. ప్రమాదకరమైన గంజాయి, డ్రగ్స్ సేవించేవారితో పాటు విక్రయించేవారి సమాచారం పోలీసులకు తెలియజేయాలన్నారు. తల్లిదండ్రులు పిల్లల నడవడికపై దృష్టిసారించాలన్నారు. మాదకద్రవ్యాలకు బానిసలైన వారిని గుర్తించి ఈగల్‌టీమ్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ ఇస్తున్నామని ఎస్ఐ వినోద్‌బాబు తెలిపారు. మాదకద్రవ్యాలు విక్రయిస్తున్నా, సేవిస్తున్నా టోల్‌ఫ్రీ నెంబరు 1972కు సమాచారం ఇవ్వాలని కోరారు. హెచ్‌ఎం. పుచ్చకాయల ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బాపట్ల ఈగల్‌టీమ్ ప్రతినిదులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామాల అభ్యున్నతే లక్ష్యంగా ప్రగతి బాట

● ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

● పీఎంఏజీవై నిధులు రూ.80 లక్షలు మంజూరు



పర్చూరు, అగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : గ్రామాలను ప్రగతిబాటలో నిలపడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేస్తున్నట్లు పర్చూరు శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఆదర్శ యోజన (పీఎంఏజీవై)లో భాగంగా పర్చూరు నియోజవర్గంలో పలు గ్రామాలకు నిధులు కేటాయిస్తున్నట్లు ఏలూరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా 19 పనులకు గాను రూ.80 లక్షల నిధులు మంజూరు చేస్తూ కలెక్టర్ జె.వెంకట మురళి ఉత్తర్వులు జారీచేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. గ్రామాల ప్రగతి, సౌకర్యాల విస్తరణ, మౌలిక వసతులు బలోపేతమే లక్ష్యంగా నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. స్థానిక ప్రజలకు మరింత సౌలభ్యం కల్పించేలా సీసీ రోడ్డు, డ్రైన్లు ఇతర వసతులు కల్పించేలా చర్యలు చేపట్టనట్లు వెల్లడించారు. అభివృద్ధి పనులను త్వరితగతిన ప్రారంభమయ్యేలా అధికారులను ఆయన ఆదేశించారు. గ్రామాల వారీగా వివరాలు ఇలా ఉన్నాయి. ఇంకొల్లు మండలం భీమవరం గ్రామానికి రూ.20 లక్షలు, యద్దనపూడి మండలం యదనమదల రూ.20లక్షలు, చినగంజాం మండలం సంతరావూరు రూ.20, లక్షలు మంజూరైనట్లు తెలిపారు. అదేవిధంగా పర్చూరు మండలంలోని దేవరపల్లికి రూ.20 లక్షల చొప్పున కేటాయించినట్లు తెలిపారు.

ఉపాధి హామీ పనుల అవకతవకలపై విచారణ



విచారణ చేస్తున్న చీరాల డిఎల్‌డీవో పద్మావతి

చినగంజాం, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి) : మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం పనులలో జరిగిన అవకతవకలపై చీరాల డీఎల్‌డీవో కే.పద్మావతి శనివారం విచారించారు. టీడీపీ బాపట్ల పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బేతపూడి సురేష్‌బాబు, తెలుగు యువత పర్చూరు నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి దేవతోటి నాగరాజు, టీడీపీ నాయకులు కనపర్తి వీరాస్వామిలు ఈ నెల 4న కలెక్టర్ కార్యాలయంలో జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారిస్తున్నట్లు పద్మావతి తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కడవకుదురు గ్రామంలో 2021-24 వరకు ఫీల్డ్‌అసిస్టెంట్‌గా కొమ్ము సుబ్బారావు పని చేశారు. సుబ్బారావు భార్య ఆశాజ్యోతి చినగంజాం కస్తూర్బాగాంధీ విద్యాలయంలో సోషల్ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తోందని, ఆమెను, తనను ఉపాధిహామీ కూలీలుగా చూపిస్తూ నగదు జమచేశారని, ప్రకాశం జిల్లా డీపీవోగా పనిచేసి ప్రస్తుతం తిరుపతి డీఎల్‌డీవో పనిచేస్తున్న జీవీ.నారాయణరెడ్డి తండ్రి రాజగోపాల్‌రెడ్డి, గ్రామ సర్పంచ్‌ని ఉపాధికూలీలుగా చూపి అక్రమంగా ఉపాధి నిధులు డ్రా చేసినట్లు ఫిర్యాదు చేశారు. నారాయణరెడ్డి తండ్రి రాజగోపాల్‌రెడ్డి 2020 మార్చి 2న మృతి చెందగా, ఆయన బతికే ఉన్నట్లు 2023 సంవత్సరం వరకు ఉపాధిహామీ నిధులు డ్రా చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదుదారుల సమక్షంలో ఆమె విచారించారు. దీనిలో భాగంగా ఉపాధి హామీ రికార్డులు పరిశీలించారు. కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయం ప్రిన్సిపాల్ ఎం.సూమాంజలిని విచారించారు. విచారణ నివేదికను కలెక్టర్‌కు అందజేయనున్నట్లు పద్మావతి తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీవో సీ.హెచ్.పూర్ణచంద్రరావు, ఏపీవో లక్ష్మిదేవి పాల్గొన్నారు.

'కోట' పాత్రలతో ఎప్పటికీ నిలిచి ఉంటారు



దివంగత సినీ ప్రముఖులకు నివాళి అర్పిస్తున్న మిత్రమండలి సభ్యులు

అద్దంకిటౌన్, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): దివంగత సినీ నటుడు కోటా శ్రీనివాసరావు తన సినీ పాత్రలతో ఎప్పుడూ జీవించే ఉంటారని చందలూరి నారాయణరావు వివరించారు. శనివారం సాయంత్రం చిన్ని శాంతయ్య సేవా సదన్‌లో ఆర్‌టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ప్రతిభామూర్తుల సభ ఎన్. నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రంగస్థల నటులు కుందుర్తి శీతారామశాస్త్రీ మాయల పకీర్ ఏకపాత్రభినయం చేశారు. కార్యక్రమానికి షేక్ మస్తాన్ ఆర్థిక సహకారాన్ని అందించారు. శ్రీరామ వృద్ధుల ఆశ్రమ స్థాపకులు రావూరి రంగయ్యను సంఘసభ్యులు సేవారత్న పురస్కారంతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు పీసీహెచ్ కోటయ్య, చప్పిడి వీరయ్య, ఆర్‌వీ రాఘవరావు, తదితరులు పాల్గొన్నారు.